ఈనాడు
బాపట్ల
సోమవారం సెప్టెంబరు 30, 2024

వైకాపా వారికే..

రాయితీ పరికరాలు

ఈనాడు – అమరావతి

రైతు బృందాల పేరుతో కట్టబెట్టిన నాటి సర్కారు

బాపట్ల మండలం ముత్తాయపాలెంలో పృథ్వి రైతుమిత్ర గ్రూపు సభ్యులకు రాయితీపై వ్యవసాయ పరికరాలిచ్చారు. వీరందరూ వైకాపావారే. ఇతర రైతులకిచ్చింది చాలా తక్కువ. దీంతో ప్రభుత్వ రాయితీ అన్నదాతలకు అక్కరకు రాకుండాపోయింది. యడ్లపాడు మండలం చెంఘిజ్‌ఖాన్‌పేటలో వెన్నముద్ద గోపాల స్వామి రైతు బృందానికి సీహెచ్‌సీ కింద ట్రాక్టరు, ఇతర వ్యవసాయ పరికరాలిచ్చారు. వీటిని కేవలం ఈ బృంద సభ్యులే సొంతానికి వాడుకుంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన అద్దెకు ఇతరులెవ్వరికీ ఇవ్వడం లేదు.

సాగును లాభసాటిగా మార్చే లక్ష్యంతో.. కూలీల ఖర్చు తగ్గించి, సమయం, సొమ్ము ఆదా చేసేలా వ్యవసాయ యాంత్రీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. రైతులకు రాయితీపై వివిధ పరికరాలిచ్చి ప్రోత్సహిస్తున్నాయి. గత ఐదేళ్ల జగన్ పాలనలో ఈ పథకం కేవలం వైకాపా కార్యకర్తలకే పరిమితమైంది. తొలుత రాయితీపై పరికరాలివ్వని నాటి ప్రభుత్వం.. చివరి రెండేళ్లలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ల పేరుతో రైతు భరోసా కేంద్రానికి ఒక యూనిట్ మంజూరు చేసింది. అప్పటి ఎమ్మెల్యేలు చెప్పిన వైకాపా నేతలు, కార్యకర్తలే రైతు బృందాల్లో చేరి ఆ పరికరాలు పొందారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో 862 రైతుభరోసా కేంద్రాలున్నాయి. వీటి పరిధిలో ఒక్కో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఐదుగురు రైతులను ఒక బృందంగా ఏర్పాటు చేసి రూ.15 లక్షల విలువైన పరికరాలిచ్చారు. ఇందులో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నుంచి 50 శాతం రుణం తీసుకోవాలని తప్పనిసరి చేశారు. మిగిలింది రైతు చెల్లిస్తే ఆయా కంపెనీలు పరికరాలు సరఫరా చేస్తాయి. ఇవి చేతికందాక రైతు ఖాతాకు మొత్తం యూనిట్ వ్యయంలో 40 శాతం సొమ్మును ప్రభుత్వం జమ చేస్తుంది. ఈ పరికరాలను రైతులు బృందంగా వాడుకుని, తోటివారికి వ్యవసాయశాఖ నిర్దేశించిన అద్దెకివ్వాలి. ఇందుకు విరుద్ధంగా బృందాల్లోని వారే వ్యక్తిగతంగా వాడుకున్నారు. దీంతో ప్రభుత్వం ఇచ్చిన రాయితీ కొందరు వైకాపా నేతలు, కార్యకర్తలకే పరిమితమైంది. మిగిలిన రైతులకు అద్దెకివ్వలేదు. దీంతో చిన్నసన్నకారు రైతులు మార్కెట్ ధర చెల్లించి పరికరాలను కొనుగోలు చేసుకోవాల్సి వచ్చింది. కొనలేనివారు అధిక అద్దెకు వినియోగించుకున్నారు. వరి విస్తారంగా పండించే ప్రాంతాల్లో క్లస్టర్లకు రాయితీపై ఇచ్చిన కంబైన్డ్ హార్వెస్టర్లు కూడా వ్యక్తిగతంగానే వాడుకున్నారు.

నెరవేరని యాంత్రీకరణ లక్ష్యం

గత వైకాపా సర్కారు తీరు కారణంగా వ్యవసాయంలో యాంత్రీకరణ అన్నది అందరికీ అందలేదు. అర్హులను కాకుండా నాటి వైకాపా ఎమ్మెల్యేలకు నచ్చినవారిని ఎంపిక చేసి పరికరాలిచ్చారు. అంతేకాదు నాటి జగన్ సర్కారు యాంత్రీకరణకు నామమాత్రంగానే నిధులు కేటాయించింది. కేంద్రం నుంచి వచ్చే నిధులకు సకాలంలో మ్యాచింగ్ గ్రాంటు విడుదల చేయకపోవడంతో పూర్తిస్థాయిలో ఉపయోగించుకోలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రైతులకు వ్యక్తిగతంగా రాయితీపై పరికరాలిచ్చి ఆదుకోవాలని కర్షకులు కోరుతున్నారు.

నేడు చలో బాపట్ల

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : తిరుమల శ్రీవారి ఆలయ పవిత్రతను కాపాడాలని కోరుతూ హిందూ దేవాలయాలకు ప్రభుత్వ పర్యవేక్షణ నుండి విముక్తి కల్పించాలంటూ సోమవారం చలో బాపట్ల కార్యక్రమం తలపెట్టినట్లు విశ్వహిందూ పరిషత్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు జ్ఞాన సత్యప్రతాప్ ఓ ప్రకటనలో ఆదివారం తెలిపారు. ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద మహా ధర్నా చేపడతామన్నారు.



చేపట్టాల్సిన నిర్మాణాలివే..

చేపలు ఎండబెట్టడానికి డ్రై యార్డు, పడవల మరమ్మతుల కేంద్రం, వలలు అల్లుకునే షెడ్డు, ఆరబెట్టే షెడ్డు, మత్స్యకారుల విశ్రాంతి గృహం, బీచ్ ల్యాండింగ్, గేరు షెడ్, మౌలిక వసతుల కల్పన, డీజిల్ బంకు, మరుగుదొడ్లు, వాహనాల పార్కింగ్, చేపల వేలంపాట ప్లాట్‌ఫారాల నిర్మాణానికి వంద ఎకరాల రిజర్వు అటవీ భూములు కావాల్సి ఉంది.

అటవీ భూములే హార్బరుకు కొర్రీలు

➺ సంక్లిష్టంగా మారిన భూ సేకరణ

➺ విస్తీర్ణం తగ్గించి పనులు సాగేలా యంత్రాంగం కసరత్తు

బాపట్ల, న్యూస్‌టుడే

జిల్లాలో తీర ప్రాంత ప్రగతిలో కీలకమైన నిజాంపట్నం హార్బరు విస్తరణ పనులు అసంపూర్తిగా నిలిచాయి. సాగరమాల ప్రాజెక్టు కింద హార్బరు విస్తరణ, నిర్మాణ పనులకు కేంద్రం రూ.451 కోట్లు కేటాయించింది. పనులు ప్రారంభమై మూడేళ్లు అవుతున్నా 61 శాతం పనులు మాత్రమే జరిగాయి. హార్బరులో వసతుల కల్పన, నిర్మాణాలకు వంద ఎకరాల రిజర్వు అటవీ భూములు కావాల్సి ఉంది. గత వైకాపా ప్రభుత్వం భూసేకరణను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. ఏడాదిన్నరగా పనులు నిలిచిపోయాయి. రిజర్వు అటవీ భూములను హార్బరు విస్తరణకు కేటాయించేలా కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతులు మంజూరు చేయించాల్సి ఉంది. భూసేకరణలో జాప్యం జరుగుతోంది. అటవీ భూముల సేకరణ ప్రక్రియ సంక్లిష్టంగా మారింది. భూసేకరణ తగ్గించి పెండింగ్ పనులు పూర్తి చేయడంపై తెదేపా కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ దిశగా అధికారులు కసరత్తు చేస్తున్నారు.

జిల్లాలో అతి పెద్దదైన నిజాంపట్నం ఫిషింగ్ హార్బరు. ఏటా రూ.250 కోట్ల విలువైన చేపలు ఈ హార్బరు నుంచి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయి. హార్బరులో జెట్టీ చిన్నది కావడం వల్ల 80 పడవలు మించి నిలపడానికి అవకాశం ఉండటం లేదు. తుపాన్ల సమయంలో ఇతర ప్రాంతాల వేట పడవలు హార్బరుకు వస్తున్నాయి. వాటిని నిలపటానికి జెట్టీ లేక ఇబ్బంది పడుతున్నారు. స్థానిక మత్స్యకారుల పడవలు దెబ్బతిని నష్టపోతున్నారు. మొగ వద్ద ఇసుక పూడిక వేసి ఉండటంతో హార్బరు నుంచి సముద్రంలోకి చేపల వేటకు వెళ్లడానికి మత్స్యకారులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. సాగరమాల ప్రాజెక్టు కింద హార్బరు విస్తరణకు కేంద్రం నిధులు మంజూరు చేసింది. హైదరాబాద్‌కు చెందిన గుత్తేదారు సంస్థ పనులు దక్కించుకుంది. 2022లో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. యంత్రాలతో మొగ వద్ద పూడిక తొలగించారు. సముద్రంలో 1.5 కి.మీ. పొడవున కొండరాళ్లతో బ్రాకిష్ వాటరు నిర్మాణ పనులు చేపట్టారు. ఆరు వందల వేట పడవలు నిలిపేలా జెట్టీ నిర్మాణానికి రెండున్నర ఎకరాల అటవీ భూమిని సేకరించారు. నిర్మాణ పనులు మాత్రం ప్రారంభించలేదు.

ప్రభుత్వానికి ప్రతిపాదనలు

రిజర్వు అటవీ భూములు హార్బరు విస్తరణ పనులకు కేటాయించాలంటే కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వశాఖ అనుమతి కావాలి. నిజాంపట్నంలో వంద ఎకరాల అటవీ భూములు తీసుకున్నందుకు ప్రతిగా పల్నాడు జిల్లా దుర్గి మండలంలో రెండొందల ఎకరాల బంజరు భూములను అటవీశాఖకు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. అనుమతుల్లో ఎలాంటి కదలిక లేకపోవడంతో ఏడాదిన్నరపైగా పనులు నిలిచిపోయాయి. తెదేపా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి హార్బరుకు అటవీ భూములు కేటాయించేలా కేంద్రం నుంచి అనుమతి కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. భూసేకరణను తగ్గించి త్వరగా అటవీ భూములు తీసుకోవటం ద్వారా పెండింగ్‌లో ఉన్న నిర్మాణాలు పూర్తి చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉంది. వంద ఎకరాల అటవీ భూములను ఏ మేరకు తగ్గించగలమన్న అవకాశాలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. సాంకేతిక నిపుణులతో కూడిన కమిటీ త్వరలో ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించనుంది. ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న తర్వాత అంతిమంగా అటవీ భూముల సేకరణలో మార్పులు చోటుచేసుకోనున్నాయి.

భూములు త్వరగా సేకరించేలా చూస్తున్నాం

నిజాంపట్నం హార్బరుకు వంద ఎకరాల అటవీ భూములను సేకరించడం కొంత సంక్లిష్టంగా మారింది. భూసేకరణ తగ్గించడానికి సాధ్యాసాధ్యాలపై పరిశీలన చేస్తున్నారు. హార్బరు విస్తరణ పనుల్లో జాప్యాన్ని నివారించడానికి వసతుల కల్పన, భవనాల నిర్మాణానికి ఇబ్బంది లేకుండా వంద ఎకరాల కన్నా తక్కువ తీసుకోవాలన్నా ఆలోచన ఉంది. – సురేష్, మత్స్యశాఖ జేడీ

ఎస్కేపు కాలువ ద్వారా పొర్లుతున్న సాగర్ జలాలు

పొంగిపొర్లే జలాశయం.. పాలనురుగులా జలం..

అద్దంకి, న్యూస్‌టుడే: అటు భారీ వర్షాలు, ఇటు సాగర్ జలాలు తోడవటంతో భవనాశి తటాకంలో నీరు పెరిగింది. ఇదే క్రమంలో అద్దంకి బ్రాంచి కాలువ నుంచి భవనాశి తటాకానికి ఎస్కేపు కాలువ ద్వారా సరఫరా అయ్యే నీరు చెక్‌డ్యాంల వద్ద పొంగిపొర్లుతోంది. రెండేళ్ల అనంతరం అటు భవనాశి, ఇటు ఎస్కేపు కాలువల్లోకి పుష్కలంగా నీరు చేరడంతో రైతుల సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎస్కేపు కాలువ పరిధిలోని కొత్తరెడ్డిపాలెం, శాంతినగర్, చిన్నకొత్తపల్లి, శింగరకొండపాలెం, గోవాడ, సాధునగర్ గ్రామాలకు చెందిన రైతులు మాగాణి సాగు చేస్తున్నారు.

భవనాశి తటాకం వద్ద జల సవ్వడి

త్వరలో రైతు సమాచార కేంద్రం ప్రారంభం

బాపట్ల, న్యూస్‌టుడే: స్థానిక వ్యవసాయ కళాశాలలో 1980 బ్యాచ్ ఏజీ బీఎస్సీ పూర్వ విద్యార్థి సుంకు హరిప్రసాద్ అందజేసిన రూ.50 లక్షల విరాళంతో రైతు సమాచార కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. 80 శాతానికి పైగా నిర్మాణ పనులు చేశారు. త్వరలో ఈ కేంద్రాన్ని ప్రారంభించి వివిధ పంటల వంగడాలు, సాగు పరిజ్ఞానాన్ని రైతుల కోసం ప్రదర్శనగా ఉంచనున్నారు. శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణుల ద్వారా సాగుదారులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వనున్నారు. రానున్న రబీ నాటికి రైతు సమాచార కేంద్రం సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు ఏజీ కళాశాల అధికారులు కృషి చేస్తున్నారు. భవనానికి సుంకు హరిప్రసాద్ రైతు సమాచార కేంద్రంగా నామకరణం చేయనున్నారు.

విద్యుత్తు స్తంభానికి తాడే ఆధారం



నిజాంపట్నం మండలంలో బావాజీపాలెం పంచాయతీలో విద్యుత్తు స్తంభానికి తాడే ఆధారమైంది. ఇటీవల కురిసిన అధిక వర్షాలకు నిజాంపట్నం- ఆముదాలపల్లి ప్రధాన విద్యుత్తు లైన్‌లో బావాజీపాలెం వద్ద రెండు స్తంభాలు పక్కకు ఒరిగాయి. వాటి సమీపంలో ఉన్న మరో విద్యుత్తు స్తంభం కూలకుండా అధికారులు తాడు సాయంతో కట్టి ఉంచారు. ఆ మార్గంలో వెళ్లే వారు దాని వంక విచిత్రంగా చూస్తున్నారు. సమస్యపై విద్యుత్తు శాఖ ఉప ఇంజినీరు కల్యాణ్ వద్ద ప్రస్తావించగా అధిక వర్షాల కారణంగా ఆ మార్గంలో రెండు స్తంభాలు ఒరిగి సరఫరాకు అంతరాయం కలిగిందన్నారు. సమీపంలో ఉన్న మరో స్తంభం ఒరిగే దశలో ఉండడంతో తాడు కట్టినట్లు పేర్కొన్నారు. అది పూర్తిగా వాలకుండా మరో స్తంభం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తామన్నారు.

- నిజాంపట్నం, న్యూస్‌టుడే

పట్టభద్రులూ.. ఓటు నమోదు చేసుకోండి

- ➺ నేటి నుంచి నవంబర్ 6 వరకు దరఖాస్తుకు అవకాశం
- ➺ డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రచురణ

గుంటూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో ఓటర్ల జాబితాకు ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి జిల్లా పరిధిలోనే ఓటరు నమోదు ప్రక్రియకు యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఆ మేరకు ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రస్తుతం పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న కె.ఎస్.లక్ష్మణరావు పదవీ కాలం 2025, మార్చితో ముగియనుంది. ఈ నేపథ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు జాబితా ప్రక్రియ అక్టోబర్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానుంది.

ఓటర్ల జాబితా షెడ్యూల్ ఇలా..

- ❖ ఓటరు నమోదుకు సెప్టెంబర్ 30న నోటిఫికేషన్ విడుదల
- ❖ 2024, అక్టోబర్ 1 నుంచి నవంబర్ 6వ తేదీ వరకు ఓటరు దరఖాస్తులు స్వీకరిస్తారు.
- ❖ నవంబర్ 23న డ్రాఫ్ట్ ఎలక్టోరల్ జాబితా ప్రకటన
- ❖ నవంబర్ 23 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ
- ❖ డిసెంబర్ 25 నాటికి అభ్యంతరాల పరిష్కారం
- ❖ డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటన

నమోదు ఎలాగంటే...

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు గుంటూరు జిల్లా అధికారి రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారు. గతంలో పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు నమోదు చేసుకున్న ఓటు ప్రస్తుతం ఉండదు. వారు కూడా కచ్చితంగా ఓటరుగా నమోదు చేసుకోవాల్సిందే. 2021, అక్టోబర్ నాటికి పట్టభద్రులైన వారు ఓటరుగా నమోదయ్యేందుకు అర్హులు. దరఖాస్తులు మండల కేంద్రాల్లోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో అందించవచ్చు. లేకుంటే ఆన్‌లైన్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు. ఇందుకు సంబంధించి ఫారం18, 19ని నమోదు చేసి ఓటరుగా నమోదయ్యేందుకు దరఖాస్తు చేసుకోవాలి.

విద్యుత్తు శాఖ డీఈగా శ్రీనివాస్

బాపట్ల, న్యూస్‌టుడే: విద్యుత్తు శాఖ డీఈగా టి.శ్రీనివాసరావు నియమితులయ్యారు. చీరాల నుంచి బదిలీపై ఆయన బాపట్ల వచ్చారు. స్థానిక డీఈ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. డీఈ మాట్లాడుతూ విద్యుత్తు సమస్యలు పరిష్కరించి వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ఇప్పటి వరకు డీఈగా పనిచేసిన హరిప్రసాద్ చీరాలకు బదిలీ అయ్యారు. పట్టణ ఏఈగా సాయి శ్రీనివాసరావు నియమితులయ్యారు. కాకుమాను నుంచి బదిలీపై బాపట్ల వచ్చారు. ఇప్పటి వరకు ఏఈగా పని చేసిన పెరుగు శ్రీనివాసరావు చెరుకుపల్లి బదిలీ అయ్యారు. చెరుకుపల్లి నుంచి ఏఈ బాషా బదిలీపై కర్లపాలెం వచ్చారు.

నిర్మాణంలో ఉన్న రాతి ముఖమండపం

రాతి ముఖమండపం నిర్మాణంపై దృష్టి

ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలని సహాయ కమిషనర్ సూచన

శింగరకొండ(అద్దంకి), న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద నిర్మాణంలో ఉన్న రాతి ముఖమండపంపై నూతన సహాయ కమిషనర్ ఎం.తిమ్మానాయుడు దృష్టి సారించారు. గుడి ప్రాంగణంలో నిర్మాణ పనులకు ఉన్న ఆటంకాలను ఆదివారం ఉదయం తొలగించారు. ఇప్పటి వరకు రాళ్లతో కూడిన వాహనాలు లోపలికి రాకపోకలు సాగించడానికి అడ్డుగా ఉన్న ఇనుప రేకుల తొలగింపు పనులు చేపట్టారు. నిర్మాణంలో రాజీపడకుండా వచ్చే ఏడాది ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాల్సిందేనంటూ గుత్తేదారును ఆదేశించారు. అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. దీంతో నిర్మాణ పనులకు సంబంధించిన ప్రక్షాళన ప్రారంభమైంది. రాతి ముఖమండపం నిర్మాణానికి తితిదే, రాష్ట్ర ప్రభుత్వం, దాతలు, సుమారు రూ.6.85 కోట్లు మంజూరు చేశారు. నిర్మాణ పనులకు 2022 ఏప్రిల్ 6న శంకుస్థాపన చేశారు. ఏడాదిలోపు పూర్తవుతాయని అంతా భావించారు. అధికారులు, గుత్తేదారు మధ్య సమన్వయం లోపించడంతో ఇప్పటికీ పూర్తి కాకుండా కొనసాగుతోంది. ఏటా ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు వార్షిక తిరునాళ్ల నిర్వహిస్తారు. ఇప్పటికే రెండు తిరునాళ్లు ఇలాగే కొనసాగాయి. రెండురోజుల క్రితం బాధ్యతలు చేపట్టిన సహాయ కమిషనర్ చెప్పిన విధంగా 2025 ఫిబ్రవరి నాటికి స్వామి వారి నిజరూప దర్శనం కల్పిస్తామని ప్రకటించడంతో పనుల్లో వేగం పెరుగుతుందని అంతా భావిస్తున్నారు. 2020లో ఈ ఆలయ సహాయ కమిషనర్‌గా పనిచేయడం తిమ్మానాయుడుకు కొంత కలిసి వచ్చే అంశం. ఇదే సమయంలో కార్యాలయంలో పనిచేసే ఇద్దరు జూనియర్ సహాయకులు వేర్వేరు ఆలయాలకు బదిలీ అయ్యారు. ఈనేపథ్యంలోనే కొత్తగా ఇద్దరు జూనియర్ సహాయకుల్ని నియమించుకోవాల్సి ఉంది. గుడిలో జరుగుతున్న వ్యవహారాలను ఉన్నతాధికారులకు నివేదించి, తగు సూచనలతో కొత్త సిబ్బందిని ఏర్పాటు చేసుకోనున్నట్లు తిమ్మానాయుడు వెల్లడించారు.

సైన్యంలో చోటు దక్కలేదు..

సివిల్స్ చిక్కింది..

నాలుగో ప్రయత్నంలో విజయం

యువ ఐఏఎస్ సూరజ్ గనోరే విజయ ప్రస్థానం

ఈనాడు డిజిటల్, నరసరావుపేట

చిన్నప్పుడు బాబాయ్ ధరించిన ఖాకీ దుస్తులు చూసి ప్రేరణ పొందా. ఇంటర్మీడియట్‌కు వచ్చే సరికి ఆర్మీ వైపు వెళ్లాలనుకున్నా.. అయితే దానికి సంబంధించి పరీక్షల్లో అర్హత సాధించలేకపోయా.. ప్రజాసేవ చేయాలంటే మరో రంగం కూడా ఉందని తెలుసుకున్నా.. సివిల్స్ పరీక్షలు రాసి ఐఏఎస్ అయ్యానని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే 'ఈనాడు'తో చెప్పారు. సాధారణంగా సివిల్స్‌లో రాణించలేక చిన్న చిన్న ఉద్యోగాలతో సరిపుచ్చుకొనేవారిని చూస్తుంటాం.. కానీ సూరజ్ మాత్రం ప్రజా సేవే లక్ష్యంగా అడుగులు వేసి అఖిల భారత స్థాయి అధికారి అయ్యారు. బీటెక్ మూడో సంవత్సరంలో ఉండగానే లక్ష్యం ఎంచుకొని, ఆ దిశగా ఐఏఎస్ సాధన గురించి వివరాలు ఆయన మాటల్లోనే తెలుసుకుందాం..

నాన్న బ్యాంకు ఉద్యోగి. అమ్మ గృహిణి. మాది మహారాష్ట్ర నాసిక్ ప్రాంతం. అక్కడే విద్యాభ్యాసం పూర్తయింది. మేము ఇద్దరం అన్నదమ్ములం. అన్నయ్య రైతు. నాకు చిన్నప్పుడు ఆర్మీవైపు వెళ్లాలని ఉండేది. ఇంజినీరింగ్ పూర్తిచేశా. బీటెక్ మూడో సంవత్సరంలో ఉండగా సివిల్స్ రాయాలని లక్ష్యం పెట్టుకున్నా. అంతకు ముందు ఇంటర్ పూర్తయ్యాక ఆర్మీ వైపు ప్రయత్నాలు చేశా. ఎన్డీఏ పరీక్ష రాశాను. తర్వాత ఎస్ఎస్‌సీ(షార్ట్ సర్వీస్ కమిషన్)లో రెండు దశలుంటాయి. అందులో మొదటి దశ దాటాను. రెండో దశలో అర్హత సాధించలేకపోయా. సమయం వృథా చేసుకోకుండా ఆ తర్వాత బీటెక్‌లో చేరా. మా బాబాయ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్. ఆయన ప్రోత్సాహంతో సివిల్స్ వైపు వచ్చా. మొత్తం నాలుగుసార్లు సివిల్స్ రాశా. నాలుగో ప్రయత్నంలో విజయం సాధించా. మొదటి రెండుసార్లు ప్రిలిమ్స్‌కే పరిమితమయ్యా. మూడోసారి మెయిన్స్ వరకూ వచ్చాను. కొంత నమ్మకం ఏర్పడింది. అప్పటికీ మా బాబాయ్ నన్ను ఈసారి ఎలాగైనా సాధిస్తావ్ అని ప్రోత్సహించడంతో నాలుగోసారి విజయం సాధించా. 2018వ బ్యాచ్. పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ నా ఆప్షనల్ సబ్జెక్టు.

కొండవీడు కోట నచ్చింది

జిల్లాలో కొండవీడుకోట బాగా నచ్చింది. పైకి వెళ్లడానికి ఘాట్‌రోడ్డు బాగా నిర్మించారు. అయితే కోటపై ఉండడానికి పూర్తిస్థాయి వసతులు లేవు. పర్యాటకంగా బాగా అభివృద్ధి చేయాల్సిన ప్రదేశం. ఎవరైనా పర్యాటకులు వస్తే రెండ్రోజులు ఉండేలా వసతులు ఉంటే బాగుంటుంది.

స్నేహితులు.. అమ్మానాన్నలతో మాట్లాడాలి

పరీక్షల్లో ఫెయిలైనా.. బాధపడుతూ నెగెటివ్‌గా ఆలోచిస్తూ కూర్చుంటే ఏం సాధించలేం. కొన్నిసార్లు అనుకున్న ఫలితాలు రానప్పుడు డిప్రెషన్‌లోకి వెళ్లిపోతుంటారు. అలాంటప్పుడు మనకు బాగా నచ్చిన స్నేహితులతో మాట్లాడాలి. అమ్మానాన్నలతో బాధ పంచుకోవాలి. అప్పుడే తర్వాత అడుగు వేయగలం. నేను మొదటి రెండుసార్లు ప్రిలిమ్స్ కూడా గట్టెక్కలేకపోయా. అయినంత మాత్రాన వెనకడుగు వేయలేదు. సివిల్స్ అనే కాకుండా ఏ రంగంలోనైనా ఇదే సూత్రం వర్తిస్తుంది. నేటి యువతకు సహనం, ఓపిక ఎక్కువగా ఉండటం లేదు. పలానా హీరోను చూసి సినిమాల్లోకి వెళ్లాలనో.. వ్యాపారవేత్తను చూసి వ్యాపారం చేయాలనో నిర్ణయాలు తీసుకుని తప్పటడుగులు వేస్తుంటారు. మనకు నచ్చిన రంగాన్ని ఎంపిక చేసుకుని అందులో కష్టమైనా ఎదురుచూసి విజయం సాధించాలి. మన సామర్థ్యాలు గుర్తించి ముందడుగు వేయాలి.

ఒత్తిడి నుంచి బయటపడటానికి క్రీడలు దోహదం

ఐఏఎస్ శిక్షణలో భాగంగా మొదట ప్రకాశం జిల్లాలో ఏడాది పాటు పనిచేశా. తర్వాత టెక్కలి సబ్ కలెక్టర్‌గా మొదటి పోస్టింగ్ వచ్చింది. ఆ తర్వాత పశ్చిమగోదావరి జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహించా. అక్కడ నుంచి రంపచోడవరం ఐటీడీఏ పీవోగా వెళ్లాను. నాకు క్రీడలంటే బాగా ఇష్టం. క్రికెట్ బాగా ఆడతా. తర్వాత బ్యాడ్మింటన్ ఇష్టం. స్కూల్‌లో ఫుట్‌బాల్ ప్లేయర్‌ని. పని ఒత్తిడి నుంచి బయటపడడానికి క్రీడల్లే ఎంపిక చేసుకుంటా. ఇప్పుడు కూడా ఖాళీ సమయం దొరికితే ఈత కొట్టడం, బ్యాడ్మింటన్ ఆడడానికి వెళతా. పని ఒత్తిడిలో ఉన్నా ఉదయం కానీ, సాయంత్రం కానీ ఆటలకు కొంత సమయం కేటాయిస్తా. రంపచోడవరంలో పని చేసేటప్పుడు అక్కడ తెలుగు తప్పించి వేరే భాష మాట్లాడరు. అక్కడ రెండేళ్లు పని చేయడంతో తెలుగు సులువుగా మాట్లాడగలుగుతున్నా.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

వృత్తి పట్ల అంకితభావంతో గత 32 సంవత్సరములుగా అధ్యాపకునిగా, యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల - అద్దంకిలో సేవలందిస్తూ నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న మా నాన్న, పెద్దనాన్న గారికి హార్దిక ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు అభినందనలతో...

Dr.సాతులూరి దాస్ - Dr.దాసరి శాంతకుమారి గార్లు
M.A., M.Phil., PhD., PGCTE, Lecturer in English
M.Sc, M.Phil, B.Ed, Phd Lecturer in Zoology

B.సంకీర్తన B.Tech (JNTU)
B.జోయల్ రాజ్‌కుమార్ (B.Tech)
S.S.నోయల్ B.E. (Bit) Postal Assistant, (CGL) Govt. of India
S.ప్రేమ్ నోయల్ B.Tech (NIT.W)

నిస్సహాయుల వివరాల నమోదు

కొల్లూరు, న్యూస్‌టుడే: కృష్ణానదికి సంభవించిన వరదల్లో కొల్లూరు కరకట్ట దిగువన పెసర్లంక రహదారికి సమీపంలోని ఓ ఇటుక కల్లంలో నిర్మించుకున్న మూడు పూరిపాకలు దెబ్బతినగా వాటిలో నివాసం ఉండే వారు సమీప వేప చెట్టు కింద ఆశ్రయం పొందుతున్నారు. నిస్సహాయులుగా మిగిలిన ఆ మూడు కుటుంబాల దీనావస్థపై 'వరద ఊడ్చేసింది - చెట్టే నివాసమైంది' అనే శీర్షికన ఈనెల 29న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆదివారం సెలవు రోజైనా ఆర్‌ఐ శివ త్రివేణి స్పందించారు. ఆమె సూచనలతో బాధిత కుటుంబాలను వీఆర్‌వో జగదీష్ ఆదివారం సందర్శించారు. ఆ కుటుంబాల స్థితి గతులను పరిశీలించారు. వారి వివరాలు నమోదు చేసుకున్నారు.

చెట్టుకింద నివాసం ఉంటున్న వారి వివరాలు తెలుసుకుంటున్న వీఆర్‌వో జగదీష్

వైద్య సహాయం ఇస్తే చాలు

పక్షవాతంతో కటిక నేలపై పడి ఉన్న నాగమ్మకు ప్రత్యామ్నాయ ఆశ్రయం కల్పించేందుకు ప్రయత్నిస్తామని వీఆర్‌వో చెప్పడంతో ఆమెకు సపర్యలు చేస్తున్న వారు అంగీకరించలేదు. ఇన్నాళ్లు తమతో కుటుంబ సభ్యురాలి మాదిరిగా మెలిగి, ఎంతో అన్యోన్యంగా జీవించిన ఆమెను అనాథలా పంపేందుకు తాము సిద్ధంగా లేమని, తామే ఆమెను కంటికి రెప్పలా చూసుకుంటామని, వైద్య సహాయం అందిస్తే చాలని చెప్పారు. రెండ్రోజులుగా తాము ద్రవరూపంలో అందిస్తున్న ఆహారం, సపర్యల వల్ల ఆమె స్థితి మెరుగు పడిందని, వైద్యం చేయిస్తే కోలుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో వీఆర్‌వో ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి వారి ద్వారా స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సంధ్యను సంప్రదించగా ఆమె నుంచి సానుకూల స్పందన లేదు. కదిలించేందుకు వీలు లేని పరిస్థితిలో ఉందని ఓసారి వచ్చి పక్షవాతంతో బాధపడుతున్న ఆమెను పరిశీలించాలని అధికారులు నచ్చచెప్పే ప్రయత్నం చేసినా రోగిని వైద్యశాలకు తీసుకు రావాల్సిందేనని వైద్యురాలు తేల్చిచెప్పారు. దీంతో వీఆర్‌వో తమ ఉన్నతాధికారుల సూచన మేరకు రోగికి అవసరమైన సేవలు, నిర్వాసితులైన వరద బాధిత కుటుంబాలకు సహాయం అందించేందుకు సోమవారం ప్రయత్నిస్తామని భరోసా ఇచ్చి వెనుదిరిగారు.

ఆరోగ్య కేంద్రానికి ఆయువు పోయరూ!

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే

నిరుపయోగంగా ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం

శాఖల మధ్య సమన్వయ లోపం వందలాది మంది గ్రామీణ ప్రజల ఆరోగ్యానికి భద్రత కరవైంది. గత వైకాపా ప్రభుత్వం ఎన్నికల ముందు హడావుడిగా ప్రారంభించిన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం (విలేజ్ హెల్త్‌క్లినిక్) నెలలు గడుస్తున్నా నిరుపయోగంగా మిగిలింది. మండలంలో వెదుళ్లపల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలో మరుప్రోలువారిపాలెం పంచాయతీలోని పాతమద్దిబోయినవారిపాలెం, బసివిరెడ్డిపాలెం, హనుమాన్‌నగర్, ఆసోదివారిపాలెం గ్రామాల ప్రజల సౌకర్యార్థం రూ.20.80లక్షల వ్యయంతో జాతీయ రహదారికి కూతవేటు దూరంలో ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించారు. ఈ ఏడాది మార్చి 14న ఎంతో ఆర్భాటంగా ఈ కేంద్రాన్ని ప్రారంభించి చేతులు దులుపుకొన్నారు.

విద్యుత్తు సదుపాయం లేదు..: కేంద్రం ప్రారంభించినా మూతబడి ముళ్ల చెట్ల మధ్య కునారిల్లుతూ విష సర్పాలకు నిలయంగా మారింది. నేటికీ ఈ కేంద్రానికి విద్యుత్తు సదుపాయం లేదు. ఆ సదుపాయం కల్పించేందుకు రూ.37వేల నగదు చెల్లించాలని విద్యుత్తు శాఖాధికారులు వైద్య ఆరోగ్యశాఖకు ప్రతిపాదనలు పంపారు. పంచాయతీ అధికారులు రూ.30వేలు చెల్లించేందుకు ముందుకు వచ్చినా, వైద్యశాఖ తరఫున రూ.7వేలు చెల్లించే విషయమై స్పష్టత రాలేదు. దీంతో సుమారు ఆరునెలలుగా నిరుపయోగంగా ఉంది.

ఎంతో ఉపయుక్తం.. : ఈ కేంద్రం ప్రారంభమైతే చిన్నపాటి జ్వరాలకు గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణంలో వైద్యశాలకు పరుగులు తీయకుండా ఇక్కడే వైద్య సేవలు పొందవచ్చు. అంతే కాక జాతీయ రహదారి పక్కనే ఉండటంతో ఏదైనా ప్రమాదాలు సంభవిస్తే క్షతగాత్రులకు సత్వరమే ప్రాథమిక చికిత్స అందించి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది. ప్రస్తుత వాతావరణ మార్పుల్లో భాగంగా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో ఈ కేంద్రాన్ని పూర్తిస్థాయిలో ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఈవోపీఆర్‌డీ శరత్‌బాబును వివరణ కోరగా విద్యుత్తు శాఖకు రూ.30వేలు గ్రామపంచాయతీ తరఫున చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నాం. మిగిలిన మొత్తం వైద్యశాఖ చెల్లిస్తే విద్యుత్తు సదుపాయం సమకూరుతుందని తెలిపారు.

వైద్యశాఖకు అప్పగించాం

వెల్‌సెన్ సెంటర్ ప్రారంభించినప్పుడే వైద్యశాఖకు భవనాన్ని అప్పగించాం. భవనానికి సంబంధించి పనులన్నీ పూర్తి చేశాం. విద్యుత్తు సదుపాయానికి సంబంధించి గ్రామపంచాయతీ, వైద్యశాఖలు సమన్వయంతో పనిచేయాల్సి ఉంది.

- మోహన్‌రావు, ఏఈ, పంచాయతీరాజ్, బాపట్ల

త్వరలో సేవలు ప్రారంభిస్తాం

ఆరోగ్య కేంద్రం విద్యుత్తు సదుపాయానికి సంబంధించి వైద్యశాఖ నుంచి రూ.7వేలు చెల్లించి విద్యుత్తు సదుపాయం కల్పిస్తాం. సిబ్బందిని నియమించి త్వరలో ప్రజలకు వైద్యసేవలు అందిస్తాం. **- విజయమ్మ, డీఎంఅండ్‌హెచ్‌వో, బాపట్ల**

వైకాపా నేత జోగి రాజాపై రౌడీషీట్

బాపట్ల, న్యూస్‌టుడే: వైకాపా నేత జోగి రాజాపై పట్టణ పోలీసులు రౌడీ షీట్ తెరిచారు. సామాజిక మాధ్యమాల్లో వర్గ వైషమ్యాలను రెచ్చగొట్టేలా పోస్టులు పెడుతున్నాడని రాజాపై పట్టణ పోలీసు స్టేషన్లో పలు కేసులు నమోదయ్యాయి. అతడి తీరుపై పట్టణ సీఐ అహమ్మద్ జానీకి తెదేపా నేతలు రెండు సార్లు ఫిర్యాదు చేశారు. దీనిపై వేర్వేరుగా కేసులు నమోదు చేశారు. గత వైకాపా పాలనలో తెదేపా నేతలను దూషిస్తూ, బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదులు అందాయి. పోలీసు స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ చేసినా రాజాలో మార్పు రాలేదని, రాజకీయ ఘర్షణలు పెంచేలా వ్యవహరిస్తుండటంతో రౌడీషీట్ తెరిచినట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

లారీ ఢీకొని బ్యాంకు విశ్రాంత మేనేజర్‌కు గాయాలు

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : రోడ్డు మలుపు దాటుతుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొని ఓ వ్యక్తి గాయాలపాలయ్యాడు. స్థానికుల సమాచారం మేరకు ఆదివారం రాత్రి ఓ వ్యక్తి కర్లపాలెం నుంచి బాపట్లకు ద్విచక్రవాహనంపై వస్తున్నాడు. అదే సమయంలో చీరాల నుంచి కర్లపాలెం వైపు వెళ్తున్న లారీ జాతీయరహదారిపై మార్కెట్ యార్డు సమీపంలో బెతెస్థ ప్రార్థన మందిరం వద్ద ద్విచక్రవాహనాన్ని ఎదురుగా ఢీకొట్టింది. ప్రమాదంలో గాయాలైన ద్విచక్రవాహన చోదకుడిని చికిత్స నిమిత్తం ప్రైవేట్ వైద్యశాలకు తరలించినట్లు సమాచారం. క్షతగాత్రుడు గతంలో ఓ బ్యాంకు మేనేజర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ పొందినట్లు తెలిసింది. ఈ ఘటనపై పోలీస్‌స్టేషన్‌లో ఎటువంటి కేసు నమోదు కాలేదు.

నిర్వహణే మరిచారా?

216ఏ జాతీయ రహదారిపై పెరుగుతున్న ప్రమాదాలు

చీరాల గ్రామీణం, చినగంజాం, న్యూస్‌టుడే

గంటకు 60 నుంచి వంద కి.మీ వేగంతో వాహనాలు దూసుకెళ్లే 216ఏ జాతీయ రహదారి అది. నిర్వహణపై అధికారులు అంతగా శ్రద్ధ పెట్టకపోవడంతో చోదకుల ప్రయాణం ప్రమాదంలో పడింది. చీరాల నియోజకవర్గంలో ఈపూరుపాలెం నుంచి పందిళ్లపల్లి వరకు మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలో పది కి.మీ వరకు ఇది విస్తరించి ఉంది. చాలా చోట్ల ఇరువైపులా చిల్ల చెట్లు పెరిగి ముళ్ల కొమ్మలు విస్తరించడంతో సమస్యగా మారింది. ప్రధాన రోడ్డుతో పాటు మార్జిన్లు, షోల్డర్లు నిర్మించిన అధికారులు వాటి నిర్వహణే మర్చిపోయారు. ఫలితంగా అంచులు ముళ్ల చెట్లతో నిండిపోతూ క్రమంగా.. షోల్డర్ల వరకు వ్యాపిస్తున్నాయి.

ఈపూరుపాలెం - స్టువర్టుపురం కుందేరు వంతెనపై సిమెంట్ లేచి బయటపడిన చువ్వలు

అదుపు తప్పుతున్న వాహనాలు

ద్విచక్ర వాహనదారులు సురక్షిత ప్రయాణంలో భాగంగా అధికంగా షోల్డర్ల భాగంలోనే రాకపోకలు సాగిస్తున్నారు. చిల్ల చెట్ల కొమ్మలు రాసుకోవడంతో వాహనాలు అదుపుతున్న పరిస్థితి నెలకొంది. భారీ వాహనాలు ఎదురైనపుడు చోదకులు కొన్నిసార్లు అంచుల్లోకి మళ్లిస్తారు. అవి పూర్తిగా చెట్లతో నిండిపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఒక్కోసారి వెళ్లలేని పరిస్థితి. చివరకు మైలు రాళ్లు కొన్ని చోట్ల కనబడటం లేదు. ఇటీవల కాలంలో జాతీయ రహదారిపై ప్రమాదాల సంఖ్య పెరుగుతోంది. ముఖ్యంగా రాత్రిపూట పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

ఏడాది కాలంలో ఘటనలివీ..

స్టేషన్	పరిధి	ప్రమాదాలు	మృతులు	గాయపడిన వారు
చీరాల రెండో పట్టణం	మూడున్నర కి.మీ	12	3	20
వేటపాలెం	నాలుగు కి.మీ	16	20	8
చీరాల గ్రామీణం	మూడు కి.మీ	2	0	2

తుమ్మచెట్ల కొమ్మలు రోడ్డుపైకి వచ్చాయంటున్న నీలాయపాలెం సర్పంచి శ్రీనివాసరావు, మరో వాహన చోదకుడు

కనబడని మైలు రాయి

ఎన్‌హెచ్‌ఏఐ పరిశీలన అంతంతమాత్రమే

జాతీయ రహదారి నిర్మాణం పూర్తయిన తర్వాత రెండేళ్లపాటు గుత్తేదారుడే నిర్వహణపై బాధ్యత వహించాలి. ఆ తర్వాత ఎన్‌ఎచ్‌ఏఐ ప్రతి ఆరు నెలలకు ఒకసారి రహదారిని పరిశీలించి కూలీలు, పొక్లెయిన్ ద్వారా నిర్వహణ పనులు చేపట్టాలి. ఈ ప్రక్రియ కొంత కాలం నుంచి నిలిచిపోవడంతో రహదారిపై పలుచోట్ల పగుళ్ల ఏర్పడి చోదకులకు ఆటంకం కలిగిస్తున్నాయి. తోటవారిపాలెం వంతెన సమీపంలో సిమెంట్ లేచి లోపల ఇనుప చువ్వలు బయటపడగా గోతులలో వాహన చక్రాలు దిగి అదుపు తప్పుతున్నాయి.

◆ చినగంజాంలోని రొంపేరు కాలువ వంతెన మలుపు వద్ద తుమ్మచెట్లు బాగా పెరిగాయి. వాటి కొమ్మలు రోడ్డుపైకి రావడంతో ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కన్పించడం లేదు. తుమ్మచెట్ల కారణంగా రాత్రి, పగలు అనే తేడా లేకుండా ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో కొందరు చనిపోగా పలువురికి గాయాలయ్యాయని నీలాయపాలెం సర్పంచి తూమాటి శ్రీనివాసరావు తెలిపారు. తుమ్మచెట్లను తొలగించి ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

విశ్వకర్మ సంఘ జిల్లా అధ్యక్షుడిగా రాజశేఖర్

చీరాల, న్యూస్‌టుడే: విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడిగా చీరాలకు చెందిన కొండిపర్తి రాజశేఖర్ ఎంపికయ్యారు. ఈమేరకు విజయవాడలో ఆదివారం జరిగిన సమావేశంలో విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ సింహాద్రి కనకాచారి చేతుల మీదుగా నియామకపు పత్రం అందుకున్నట్లు రాజశేఖర్ తెలిపారు. రాజశేఖర్‌కు పలువురు సంఘ ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

'ఔషధ నిరోధకతతో సంభవిస్తున్న మరణాలే అధికం'

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: కొవిడ్ సమయంలో సంభవించిన మరణాలతో పోలిస్తే ఔషధ నిరోధకత వల్ల ఏడాదిలోనే అంతకంటే ఎక్కువ మంది చనిపోతున్నారని సీఎంసీ వెల్లూరుకు చెందిన వైద్యుడు బాలాజీ వీరరాఘవన్ ఆవేదన వ్యక్తం చేశారు. క్రిటికల్ కేర్, ఇన్‌ఫెక్షియస్ వ్యాధులపై గుంటూరులో ప్రాంతీయ వైద్య విద్య కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. వైద్యుడు బాలాజీ మాట్లాడుతూ యాంటీబయాటిక్స్‌ని తట్టుకుని నిలబడే మొండి బ్యాక్టీరియా దీనికి కారణమన్నారు. జలుబు లాంటి వైరస్‌లకు కూడా వైద్యుల సిఫార్సు లేకుండానే మందుల దుకాణాల నుంచి నేరుగా కొనుగోలు చేస్తున్నారన్నారు. మూడు రకాల కొత్త యాంటీ బయాటిక్స్ మన దేశంలో అందుబాటులోకి వస్తున్నాయని ఇందులో ఒకటి ఆదివారమే విడుదలైందన్నారు. మిగిలిన రెండు ఏడాది లోపు రానున్నాయన్నారు. అత్యవసరమైతే కేంద్రం ప్రత్యేక అనుమతితో వాడుకోవచ్చన్నారు.

సినీ పరిశ్రమకు రాయితీలివ్వాలి

చెరుకుపల్లి న్యూస్‌టుడే: రాయితీలు కల్పించటం ద్వారా సినీ పరిశ్రమ తెలంగాణ నుంచి రాష్ట్రానికి వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు దిలీప్‌రాజా కోరారు. చెరుకుపల్లిలో ఆయన ఆదివారం మాట్లాడుతూ సాంకేతిక నైపుణ్యంతో భారత సినీ పరిశ్రమ ప్రపంచ దేశాల దృష్టిని ఆకట్టుకొందన్నారు. 2025 ఆస్కార్ అవార్డుల ఎంపిక కోసం ప్రపంచవ్యాప్తంగా 29 ఎంట్రీలు రాగా భారతదేశం నుంచి వెళ్లిన లాపతా లేడీస్ సినిమాకు చోటు దక్కటంపై హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో పెనుమూడి, నిజాంపట్నం ప్రాంతాలు సినిమాల చిత్రీకరణకు చాలా అనువుగా ఉన్నాయని, ఆయా ప్రాంతాల్లో షూటింగ్‌లు జరుపుకొనేందుకు ప్రభుత్వపరంగా మరిన్ని వసతులు కల్పిస్తే పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందడమే కాక, రాష్ట్రానికి ఆదాయం కూడా లభిస్తుందన్నారు. ఇటీవల తాను మంత్రి అనగాని సత్యప్రసాద్‌ని కలసి పెనుమూడి, నిజాంపట్నంలో వసతుల కల్పనకు తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు శ్రీనివాసయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం - మంగళగిరి - గుంటూరు జిల్లా

సీల్డ్ టెండరు-కం-బహిరంగ వేలం పాట ప్రకటన

శ్రీ స్వామి వారి దేవస్థానమునకు సంబంధించిన మంగళగిరి పట్టణములో టిడ్కో గృహముల వద్ద గల దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్‌లో గల 6 షాపులను ది. 07-10-2024 ఉదయం గం॥ 11-00 లకు సీల్డ్ టెండర్లు - కం- బహిరంగ వేలం పాటను షాపింగ్ కాంప్లెక్స్ నందు నిర్వహించబడును. కావున ఆసక్తిగల వారు పూర్తి వివరములకు దేవస్థానం కార్యాలయం నందు సంప్రదించగలరు.

ఇట్లు, సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి

నేరాల కట్టడికి పోలీసు పెట్రోలింగ్ ముమ్మరం

బాపట్ల, న్యూస్‌టుడే: నేరాలు కట్టడి చేయటానికి రాత్రిపూట పోలీసు పెట్రోలింగ్‌ను ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తుషార్ డూడీ తెలిపారు. ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఆయన ఆదివారం మాట్లాడుతూ రాత్రిళ్లు అనుమానాస్పదంగా సంచరిస్తున్న వారిని విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. గుర్తింపు పత్రాలు లేకుండా అకారణంగా అర్ధరాత్రి సమయంలో వీధుల్లో సంచరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. పోలీసు గస్తీని పటిష్ఠం చేశామన్నారు. పాత నేరస్థులు, రౌడీషీటర్ల కదలికలపై నిఘా పెట్టామని పేర్కొన్నారు. అనుమానిత ప్రాంతాల్లో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ తుషార్ డూడీ

ఆహ్లాదకర ప్రయాణం విషాదాంతం

ఎదురెదురుగా ఆర్టీసీ బస్సు, టాటా ఏస్ ఢీ ✦ ఇద్దరి దుర్మరణం ✦ 8 మందికి తీవ్రగాయాలు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే : అప్పటి వరకు ఆహ్లాదకరంగా సాగిన వారి ప్రయాణంలో విషాదం నెలకొంది. పది నిమిషాల్లో ఇళ్లకు చేరుతామనుకునే లోగా రోడ్డు ప్రమాదం రూపంలో ఇద్దరిని మృత్యువు కబళించగా 8మంది తీవ్ర గాయాలపాలయ్యారు. రేపల్లె పట్టణ పోలీసుల కథనం ప్రకారం మండలంలో పెదఅరవపల్లి గ్రామానికి చెందిన మాతంగి గంగాధర్ (42) పెదనాన్న వర్ధంతి శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన వారు, కొందరు బంధువులు, కుటుంబ సభ్యులు మొత్తం 10మంది ఆహ్లాదంగా గడిపేందుకు కృష్ణాజిల్లా మచిలీపట్నం మంగినపూడి బీచ్‌కు గంగాధర్ సొంత టాటాఏస్ (సరకు రవాణా వాహనం)లో వెళ్లి సాయంత్రానికి తిరుగు పయనమయ్యారు. వారి వాహనం పులిగడ్డ పెనుమూడి వారధిపై ప్రయాణిస్తుండగా చీరాల నుంచి మచిలీపట్నం వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో టాటా ఏస్ స్టీరింగ్ మధ్యలో నలిగి గంగాధర్ అక్కడికక్కడే మృతిచెందాడు. గాయపడిన దోనేపూడి రాజేష్ (ఊలుపాలెం), గురవయ్య, అమ్ములు (తండ్రీకూతురు, తెనాలి), శ్యామ్ (20, పెదన, గంగాధర్ మేనల్లుడు), దున్నా శ్రావ్య, కల్యాణ్‌బాబు (గంగాధర్ కుమార్తె, అల్లుడు)ను అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ శ్యామ్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మనోజ్, రత్నకుమారి (గంగాధర్ కుమారుడు, భార్య, కుమార్తె), సౌజన్య (తెనాలి)ను రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. రేపల్లె నుంచి క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రమాద స్థలాన్ని డీఎస్పీ మురళీకృష్ణ, సీఐ మల్లికార్జునరావు పరిశీలించి వివరాలు సేకరించారు. గంగాధర్ మృతదేహాన్ని యాన్ని పోస్ట్‌మార్టం కోసం రేపల్లె వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ప్రమాద సమాచారంతో పెదఅరవపల్లి గ్రామం దుఃఖ సాగరంలో మునిగిపోయింది.

గంగాధర్ (పాతచిత్రం)

గాయాలైన సౌజన్య

చికిత్స పొందుతున్న రత్నకుమారి

ప్రమాదంలో నుజ్జయిన టాటా ఏస్

ధ్వంసమైన ఆర్టీసీ బస్సు ముందు భాగం

టైప్ పరీక్షలకు 38 మంది హాజరు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ సాంకేతిక విద్య శిక్షణ మండలి ఆధ్వర్యంలో రేపల్లె పాలిటెక్నిక్ కళాశాలలో టైప్ రైటింగ్ పరీక్షలు ఆదివారం నిర్వహించారు. తెలుగు, ఇంగ్లిష్ లోయర్, హయ్యర్ గ్రేడ్‌లకు జరిగిన పరీక్షలకు 41 మందికి 38 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ చంద్రశేఖర్ తెలిపారు. అధ్యాపకులు మల్లికార్జునరావు, నరేష్, నరేంద్ర పర్యవేక్షించారు.

బ్రాయిలర్ ధరలు

(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 121, రిటైల్ ధర - 143, చికెన్ విత్‌స్కిన్ - 207, చికెన్ స్కిన్‌లెస్ - 236.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -116 రిటైల్ ధర 138 చికెన్ విత్ స్కిన్ - 200, చికెన్ స్కిన్‌లెస్ - 228.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 248 చికెన్ స్కిన్‌లెస్ - 258.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్లు ధర 100 గుడ్లకు రూ. 535 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.84/-.

ఐసీడీఎస్ జిల్లా సమన్వయకర్తగా సురేంద్ర

బాపట్ల, న్యూస్‌టుడే: ఐసీడీఎస్ జిల్లా సమన్వయకర్తగా బి.సురేంద్రబాబు నియమితులయ్యారు. ఐసీడీఎస్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పీడీ ఉమ నుంచి నియామక పత్రాన్ని ఆయన అందుకున్నారు. ప్రాజెక్టు సహాయకురాలిగా కె.శారదామణి, బ్లాక్ సమన్వయకర్తలుగా పి.యోగలక్ష్మి (అమృతలూరు), బి.రత్నకిరీటి (బాపట్ల), జి.స్వప్న (పల్లపట్ల), వి.అరుణ (రేపల్లె) నియమితులయ్యారు. పీడీ మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేసి ఐసీడీఎస్ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేలా కృషి చేయాలన్నారు.

ఐసీడీఎస్ పీడీ ఉమా నుంచి నియామక పత్రం అందుకుంటున్న సురేంద్ర

91.9FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008538017

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 91699 22299.

FINANCIAL SERVICES

పర్సనల్, వ్యవసాయ భూములకు, రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు, ఇండస్ట్రీలకు తక్కువ వడ్డీకే ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 90632 90864.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. గుంటూరు:- మాధవి గ్రాండ్ లాడ్జి ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 1, 15 తేదీల్లో లాడ్జిలో మందులు.

REAL ESTATE

PLOT FOR SALE

BAPATLA

చీరాల, హరిప్రసాద్‌నగర్, రైల్వే స్టేషన్ దగ్గరలో అన్ని సదుపాయులు, ఇళ్ళు ఉన్న మంచి కాలనీలో 8 సెంట్లు ఉన్న ఇంటి స్థలం అమ్మకానికి కలదు. Ph:9618306469.

GENERAL

గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని గోరంట్లలో పంచాయతీ ఆఫీసు ఎదురు లైను ఇళ్ళు మధ్యలో 450 గజాల స్థలం మొత్తంగా/ విడివిడిగా అమ్మబడును. 75699 85166.

దసరా ఆఫర్ రిజిస్ట్రేషన్ ఫ్రీ గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని గోరంట్ల నందు 400 చ॥గ॥ ఉత్తరం పడమర కార్నర్ ప్లాట్, 200 చ॥గ॥ తూర్పు ఫేసింగ్ ఉడా అప్రూవల్ కలిగిన ప్లాట్ అమ్మకం. 95157 14607.

TO LET

COMMERCIAL

గుంటూరు అరండల్‌పేట 3/2 లైన్ టెంపుల్ ప్రక్కన నార్త్‌ఫేసింగ్ గ్రౌండ్ ఫ్లోర్ & ఫస్ట్ ఫ్లోర్ కమర్షియల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 94407 68104.

JOBS

REQUIREMENT: Billing cashier for Restaurant Exp: 1 to 3 yrs Qualification: Any Degree + computer knowledge. 63036 36898.

Wanted Junior Accountants (Male Only) to work in a reputed construction Company in Guntur. Q: B.Com/ MBA with MS Office & Tally experience: 83284 41444.

Wanted Experienced Faculties to Teach MS Office, C Language, Java, Python, Tally, SAP, Auto CAD, 3DS Max, Revit, Catia, Spoken English. Ph: 82971 81899.

Wanted Accountant (F) well knowledge of accounting in Computers (MS Word, MS Excel etc) Note: Min Exp: 2 Years/ Salary: 20,000/- Timings: 10AM - 7.30 PM. ✆: 77028 34555.

టీమ్‌లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ బ్యాంక్ అనుబంధ సంస్థలో కావలెను. Sal+INC 40 వేలు. వ: 30-65 Q:10th +. రిటైర్డ్, వ్యాపారస్తులు, ఇన్సూరెన్స్ ఏజంట్స్, మార్కెటింగ్. ✆ 99666 34511.

హైదరాబాద్ స్టార్ హోటల్స్ మల్టీప్లెక్స్ సినిమా థియేటర్లలో బాయ్స్ & గర్ల్స్ కావలెను. రూమ్, ఫుడ్ బస్ పాస్ ఫ్రీ. శాలరీ: 16000-25000. Ph: 9550110629, 8466882075.

ప్రముఖ చిట్స్ ఎక్స్‌పర్ట్ సంస్థ నందు పనిచేయుటకు 3 సం॥ల అనుభవం కలిగిన అకౌంటెంట్ కావలెను. 90147 42663, 77806 68407.

హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18k. ✆ 96405 28899, 96406 48899.

త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 18 K. ✆ 85209 80099, 85208 74499.

D.T.P./ గ్రాఫిక్ డిజైనర్స్ హైదరాబాద్, గుంటూరు, విజయవాడలలో పనిచేయుటకు డిగ్రీ, ఇన్‌డిజైన్, ఫోటోషాప్, తెలుగు యాపిల్ కీబోర్డ్‌పై అనుభవం ఉన్నవారు రెజ్యూములను hoadvtjobs@gmail.com కు పంపగలరు.

రాయల్ ఎన్‌ఫీల్డ్ షోరూమ్ గుంటూరు నందు పనిచేయుటకు మేనేజర్ (exp.2సం॥), సేల్స్ ఎగ్జిక్యూటివ్ (M/F, exp.2సం॥), మెకానిక్స్ (గుంటూరు, చిలకలూరిపేట, పొన్నూరు) కావలెను. ✆ 83416 22655, 81430 08501.

గుంటూరులో ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు హౌస్ కీపింగ్ స్టాఫ్ మరియు రిసెప్షన్ నిస్ట్, రూమ్ సర్వీస్ బాయ్స్, వాచ్‌మెన్ కావలెను. సంప్ర॥ ✆ 97011 71116.

విశ్రాంత ఉద్యోగులకు శుభవార్త! అదనపు ఆదాయం కొరకు గుంటూరు నగరంలోని ప్రముఖ బ్యాంకు అనుబంధ సంస్థలో కలసి పనిచేయుటకు 50 సం॥ పైబడి 10th పాస్ అయిన వారు కావలెను. ✆ 81210 09396.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589, 91549 76437

బాపట్ల

•బాపట్ల • రేపల్లె • వేమూరు

సత్ప్రవర్తనతో మెలగాలి

చందోలు(పిట్టలవానిపాలెం): చందోలు పోలీస్‌స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్సై శ్రీనివాస్ ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. హింసావాదాన్ని విడనాడాలని, సత్ప్రవర్తన కలిగి ఉండాలని శాంతి భద్రతలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటంకం కలిగించరాదని హెచ్చరించారు. సోదరభావంతో మెలగాలని, గౌరవప్రదమైన జీవితం గడపాలనే వారికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత

కొల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని పోతార్లంక శివారు రావిలంకలో 30 వరద బాధిత కుటుంబాలకు దేవరపల్లి అగ్గిరామయ్య ఛారిటబుల్ ట్రస్టు సమకూర్చిన సుమారు రూ. 30 వేలు విలువ కలిగిన నిత్యావసరాలను ఆదివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తోకలవానిపాలెం సర్పంచి కృష్ణమోహన్, బాబు, కిషోర్ బాబు, నల్లయ్య, పున్నారావు పాల్గొన్నారు.

మురుకుండపాడులో తాగునీటికి కటకట

ధ్వంసమైన ట్యాంకు

బాపట్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మురుకుండపాడులో రక్షిత నీటి పథకానికి చెందిన ట్యాంకు ధ్వంసమైంది. శుద్ధి చేసిన నీరు ఈ ట్యాంకులోకి వెళ్తుంది. గ్రామస్థులు ట్యాంకు నుంచి పరిశుభ్రమైన నీటిని బిందెల్లో పట్టుకుని తాగునీటిగా వినియోగిస్తున్నారు. ట్యాంకు ధ్వంసం కావటంతో పరిశుభ్రమైన తాగునీరు అందక స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ బాషాను సంప్రదించగా కొత్త ట్యాంకు ఏర్పాటు చేయించి తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

వారం రోజులుగా అంధకారంలోనే..!

పురపాలక సంఘంలో 9వ వార్డు చిల్లరగొల్లపాలెంలో మహాలక్ష్మి చెట్టు నుంచి వీధి దీపాలు వారం రోజులుగా వెలగటం లేదు. రాత్రిళ్లు వీధులన్నీ చీకట్లు అలుముకుని స్థానికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పురపాలక కమిషనర్ నిర్మల్‌కుమార్ దృష్టికి సమస్యను తీసుకెళ్లగా కొత్త దీపాలు అమర్చి సమస్య పరిష్కరిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, బాపట్ల

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73135, వేమూరు: 91107 837382

? బొర్రావారిపాలెం పంచాయతీ అచ్యుతపురం గ్రామంలో సేకరించిన చెత్తను రేపల్లె ప్రధాన మురుగు కాల్వ వంతెన పక్కనే పారబోస్తున్నారు. రేపల్లె- నిజాంపట్నం ప్రధాన రహదారి కావడంతో ప్రయాణికులు, స్థానిక ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. సమస్య పరిష్కరించాలి. **- స్థానికుడు, అచ్యుతపురం**

✓ క్షేత్రస్థాయికి సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం.

- వీరాస్వామి, పంచాయతీ కార్యదర్శి, బొర్రావారిపాలెం

– న్యూస్‌టుడే, నిజాంపట్నం

? అద్దేపల్లి గ్రామదేవత ఆడెమ్మ తల్లి దేవస్థానం ఎదురు బజారులో మూడు చోట్ల వీధి లైట్లు వెలగడం లేదు. రాత్రి సమయంలో ఇబ్బందిగా ఉంది. చిన్నారులు, విద్యార్థులు ఆ మార్గంలో రావాలంటే భయపడుతున్నారు.

- పెరికల అజయ్‌కుమార్, భట్టిప్రోలు

✓ పంచాయతీ సిబ్బందిని పంపి మరమ్మతులకు గురైన లైట్లను తొలగించి కొత్త దీపాలు ఏర్పాటు చేస్తాం.

- శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, భట్టిప్రోలు

– న్యూస్‌టుడే, భట్టిప్రోలు

వీధులు శుభ్రం

చెరుకుపల్లి: చెరుకుపల్లి కాపుల బజారులో పారిశుద్ధ్యం లోపించింది. దీని వల్ల స్థానికుల ఇబ్బందులను ఈనెల 28న 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు' అధికారుల దృష్టికి తేగా పంచాయతీ అధికారులు స్పందించారు. కాపుల బజారులో వీధులు శుభ్రం చేసి ఎస్సీ కాలనీలోని పల్లపు ప్రాంతాల్లో నిలచిన వర్షపు నీటిని మోటార్లతో బయటకు పంపారు. సమస్య పరిష్కారం కావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

స్పందనకు వందనం

మురుగు తొలగింది

చందోలు పెద్దమసీదు వీధిలో సీసీ రహదారిపై మురుగు నీరు నిల్వ ఉండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారికి రెండు వైపులా కాల్వలు లేకపోవడంతో ఇళ్లలో వాడుక నీరంతా రహదారిపైకి చేరుతోంది. దీనివల్ల స్థానికుల ఇబ్బందిని 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన ఈనెల 27న 'ఈనాడు' అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన గ్రామ కార్యదర్శి శేషగిరిరావు సిబ్బందిని పంపి రహదారిపైకి మురుగునీరు రాకుండా కాల్వ తీయించారు. సమస్య పరిష్కారం కావటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, చందోలు (పిట్టలవానిపాలెం)

? పట్టణంలో రాజీవ్‌గాంధీ కాలనీ శ్మశానవాటిక వెనక ఖాళీ స్థలాల్లో నెల రోజులుగా వర్షపు నీరు నిలిచి దుర్వాసన వస్తోంది. **- వెంకాయమ్మ, స్థానికురాలు**

✓ ఖాళీ స్థలాల్లో నిలిచిన నీటిని బయటకు పంపించి సమస్య పరిష్కరిస్తాం. దోమల లార్వాలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయిస్తాం. **- ఉమామహేశ్వరరావు, పురపాలక ఏఈ**

– న్యూస్‌టుడే, బాపట్ల

చుండూరు: అలపాడులో రెండోసారి నీట మునిగిన వరి నాట్లు

నిజాంపట్నం: ఇంకా నీటిలోనే పొలాలు

ముంపు ముప్పు తీరేదెన్నడో?

వైకాపా పాలనలో పార మట్టి తీయక రైతులకు కష్టాలు

న్యూస్‌టుడే, చుండూరు, నిజాంపట్నం, భట్టిప్రోలు

భట్టిప్రోలు: పొలాల్లో నీటిని బయటకు పంపుతున్న రైతు

ఈనెల మొదటి వారంలో కురిసిన భారీ వర్షాలకు తీర ప్రాంతంలో వేలాది ఎకరాల వరి పైరు నీట మునిగి పాడైంది. పొలాల్లో చేరిన నీరు తగ్గడంతో పలువురు రైతులు చెరుకుపల్లి, బాపట్ల ప్రాంతం నుంచి వరి నారు తీసుకొచ్చి చుండూరు, పెదగాదెలవర్రు, అలపాడు తదితర గ్రామాల్లో మళ్లీ నాట్లు వేశారు. అల్పపీడనం ప్రభావంతో నాలుగు రోజుల క్రితం కురిసిన వర్షాలకు అలపాడులో రెండోసారి వేసిన నాట్లు మళ్లీ నీటమునిగాయి. దీంతో రెండోసారి వేసిన పంట కూడా దెబ్బతింటోందని వాపోతున్నారు. నిజాంపట్నం మండలంలో రేపల్లె, భట్టిప్రోలు ప్రధాన మురుగు కాల్వలు నేటికీ పొంగి పొర్లుతూనే ఉన్నాయి. గత ప్రభుత్వం మురుగు కాల్వల్లో పార మట్టి తీయకపోవడం వల్లే ముంపు సమస్య తప్పడం లేదని కర్షకులు కలత చెందుతున్నారు. భట్టిప్రోలు మండలం అద్దేపల్లి, ఐలవరం గ్రామాల్లోని బాడవ పొలాలు రెండోసారి నీట మునిగాయి. రైతులు పొలాల్లోని నీటిని బయటకు పంపేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. ఇప్పటికే రూ.15 వేలకు పైగా పెట్టుబడి పెట్టామని తెలిపారు. మొదటి సారి కురిసిన వర్షానికి పైరు కొంత దెబ్బ తిందని, రెండోసారి మునిగిన పైరు ఏ మేరకు పనికొస్తుందోనని ఆవేదన చెందుతున్నారు.

గిరిజనులకు అనగాని యువసేన అండ

చెరుకుపల్లి న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఇళ్ల చుట్టూ నీరుచేరి ఉపాధి కోల్పోయిన ఎస్టీల ఇళ్లను మండల తెదేపా నాయకులు, అనగాని యువసేన ఆదివారం సందర్శించారు. ఒక్కో కుటుంబానికి 10 కిలోల బియ్యం, కిలో చొప్పున వంట నూనె, కందిపప్పు అందజేశారు. ఈ సందర్భంగా తమకు రేషన్‌కార్డులు లేవని, పింఛను మంజూరు చేయించాలని బాధితులు కోరారు. స్పందించిన తెదేపా నాయకుడు మొఖమాటం రాధాకృష్ణ మూర్తి మాట్లాడుతూ విషయం మంత్రి అనగాని దృష్టికి తెచ్చి వీలైనంత త్వరలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగుల పున్నారావు, శొంఠి సుబ్బయ్య, కొఠారి వరప్రసాద్, ఉప్పలపాటి వెంకటసుబ్బయ్య, పవన్ కల్యాణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి దసరా శరన్నవరాత్రులు

శ్రీ పోలేరమ్మ అమ్మవారు

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : బాపట్ల గ్రామ అధిష్ఠాన దేవత శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానంలో అక్టోబరు 3 నుంచి 12 వరకు దసరా మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి కోకి శ్రీనివాసరెడ్డి ఆదివారం తెలిపారు. శుద్ధ పాడ్యమి నుంచి శుద్ధ దశమి వరకు జరిగే మహోత్సవాల్లో అమ్మవారు రోజుకో విశేష అలంకారంలో దర్శనమిస్తారని చెప్పారు. ప్రతి నిత్యం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు జరుగుతాయని, భక్తులు పాల్గొనాలని దేవస్థానం కమిటీ సభ్యులు కోరారు.

మహాశక్తి దేవతగా చందోలు బండ్లమ్మ

చందోలు (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : చందోలు శ్రీబండ్లమ్మ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని సువర్ణమాత్రుకా బంగారు కాసులహారంతో అలంకరించగా 'మహాశక్తి దేవత'గా దర్శనమిచ్చారు. పిట్టలవానిపాలెం, జి.ఎన్.పాలెం బండ్లమ్మ ఆలయాల్లో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు జరిపారు. అల్లూరులో శ్రీఅల్లూరమ్మ అమ్మవారికి భక్తులు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

← అలంకరణలో బండ్లమ్మ అమ్మవారు

అండర్-14, 17 షటిల్ బాల బాలికల జట్లతో ఉపాధ్యాయులు

జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మాంట్‌ఫోర్ట్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి అండర్-14, అండర్-17 విభాగాల్లో బాల బాలికలకు కబడ్డీ, ఖోఖో, షటిల్, వాలీబాల్, చదరంగం, యోగా పోటీలు ఆదివారం నిర్వహించారు. రేపల్లె పట్టణం, రేపల్లె, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాలకు చెందిన 450 మందికిపైగా విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ప్రతి విభాగంలో ప్రతిభ కనపర్చిన విద్యార్థులను ఇద్దరు చొప్పున జిల్లా పోటీలకు ఎంపిక చేశామని నియోజకవర్గ సమన్వయ కర్త రమేష్‌బాబు తెలిపారు. క్రీడా శిబిరాన్ని మాంట్‌ఫోర్ట్ పాఠశాల ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్‌కుమార్ ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాపట్ల జిల్లా కార్యదర్శి కరీముల్లా, వ్యాయామోపాధ్యాయులు కృష్ణప్రసాద్, సాంబశివరావు, నాగబాబు, వీరాస్వామి, సాంబశివరావు, సుబ్బారావు, చైతన్య తదితరులు పోటీలు పర్యవేక్షించారు.

గోవు ఘోష విను గోవిందా

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె రైలుపేట రామాలయంలో భాజపా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గోవు ఘోష విను గోవిందా కార్యక్రమం నిర్వహించారు. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ కాకుండా రాష్ట్రంలో గోశాలలు నిర్మించి గోసంతతిని పెంచి తిరుమలకు నెయ్యి సరఫరా చేసేలా కూటమి ప్రభుత్వం దృష్టిసారించాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సాంబశివరావు కోరారు. నేతలు వెంకటేశ్వరరావు, రామరాజు, సాయిబాబు, కిశోర్, సురేష్, సునీత పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు బియ్యం పంపిణీకి సిద్ధం

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భట్టిప్రోలు, అద్దేపల్లి, ఐలవరం గ్రామాల్లో ఉన్న చేనేత మగ్గాల్లోకి నీరు చేరింది. కార్మికులు ఉపాధి కోల్పోయారు. సమస్యను తెదేపా నాయకులు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు దృష్టికి తీసుకెళ్లడంతో జౌళిశాఖ ఆధ్వర్యంలో నీరు చేరిన మగ్గాలను సర్వే చేయించారు. సుమారు 500 మగ్గాల్లోకి నీరు చేరి కార్మికులు ఉపాధి కోల్పోయారని అధికారులు అంచనా వేశారు. వారికి రెండ్రోజుల్లో బియ్యం పంపిణీ చేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

త్వరలో కాలినడక వంతెన నిర్మాణం!

బాపట్ల, న్యూస్‌టుడే: స్థానిక రైల్వేస్టేషన్లో త్వరలో కాలినడక వంతెన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఏడీఆర్‌ఎం శ్రీనివాస్ తెలిపారు. రామకృష్ణాపురం రైల్వేగేటు వద్ద ట్రాక్ మరమ్మతులను ఆయన ఆదివారం పరిశీలించి మాట్లాడుతూ భర్తిపూడి వద్ద ఆర్‌యూబీ నిర్మాణ పనులకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు. బాపట్లను అమృత్ రైల్వేస్టేషన్‌గా అభివృద్ధి చేసి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా హోమం

హోమ పూజల్లో జనసేన, భాజపా నాయకులు

చందోలు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : సనాతన ధర్మ పరిరక్షణ కోసం జనసేన అధినేత చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షను ప్రతి పల్లెకు తీసుకెళ్లాలని, హైందవ ధరాన్ని మనమే కాపాడుకోవాలని బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన శివన్నారాయణ అన్నారు. ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా చందోలు శ్రీబండ్లమ్మ ఆలయంలో ఆదివారం పూర్ణాహుతి హోమం నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర స్థాయిలో ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం నుంచి నియోజకవర్గంలోని అన్ని దేవాలయాల్లో దీపారాధన కార్యక్రమం, ఓం నమో నారాయణాయ మంత్ర పఠనం, నగర సంకీర్తన, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు హుస్సేన్ బేగ్, భాజపా నాయకులు రామకృష్ణ, పరిమి రామకృష్ణ సాయిబాబా, రత్నకుమార్, నామన శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

అమృతలూరులో శోభాయాత్ర

అమృతలూరు, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ కల్తీకి నిరసనగా అమృతలూరులో ఆదివారం రాత్రి శోభాయాత్ర నిర్వహించారు. శివా టెంపుల్ యూత్ ఆధ్వర్యంలో శ్రీఅమృతేశ్వరస్వామి దేవస్థానం వద్ద నుంచి బయలుదేరి గ్రామంలోని ప్రధాన వీధుల్లో స్వామి వారి చిత్రపటం, ఎర్ర జెండాలతో గ్రామోత్సవం చేశారు. హరే శ్రీనివాస భజన సమాజం మహిళలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పిల్లల ప్రవర్తన తల్లిదండ్రులు గమనించాలి

బాపట్ల గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ గంగాధర్

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనించాలని గ్రామీణ సీఐ కె.గంగాధర్ హితవు పలికారు. మండల పరిధిలోని కంకటపాలెం, నరసాయపాలెం గ్రామాల్లో బహిరంగ పోలీస్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి రూ.లక్షలు వెచ్చించి పట్టణాల్లో పిల్లలను చదివిస్తున్నారని, కళాశాలలు, పాఠశాలలకు వెళ్లి వస్తున్న పిల్లల ప్రవర్తన, వారి తీరును గమనిస్తుండాలని సూచించారు. చిన్న వయస్సు నుంచే పిల్లలను సన్మార్గంలో పెంచితే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరూ శాంతియుతంగా మెలగాలని, వివాదాలు, ఘర్షణలకు పాల్పడవద్దని సూచించారు. గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగరాదని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దన్నారు. కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

మధుర గాయనికి ఘన నివాళి

బాపట్ల, న్యూస్‌టుడే: తన మధుర గానంతో దేశ వ్యాప్తంగా సంగీతాభిమానులను గాయని లతా మంగేష్కర్ అలరించారని సప్తస్వర సంగీత కళాశాల ప్రిన్సిపల్ కోటిరాజ్ అన్నారు. లతా మంగేష్కర్ జయంతి సందర్భంగా సాహితీ భారతి ఆధ్వర్యంలో పట్టణంలోని సప్తస్వర సంగీత కళాశాలలో ఆమె చిత్రపటానికి రచయితలతో కలిసి పూలమాల వేసి ఆదివారం నివాళి అర్పించారు. సాహితీభారతీ అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ మాట్లాడుతూ 30 బాషల్లో 50 వేల పాటలు పాడి భారత సంగీత ప్రపంచంలో చెరగని ముద్ర వేశారన్నారు. సంస్థ కోశాధికారి ఆదం షఫీ, సంగీత కళాశాల ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

వేద ఫౌండేషన్ సేవలు అభినందనీయం

చెరుకుపల్లి న్యూస్‌టుడే: పర్యావరణ హితం కోరుతూ వేద ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని తెదేపా నాయకుడు మొఖమాటం రాధాకృష్ణ మూర్తి అన్నారు. ఆహార భద్రత అధికారి, చెరుకుపల్లి గ్రామస్థుడు మొఖమాటం శ్రీనివాసరావు ఫౌండేషన్ ద్వారా గ్రామంలో మొక్కలు నాటడంపై హర్షం వ్యక్తం చేశారు. శ్మశానవాటిక, చెన్నకేశవ నగర్ తదితర ప్రాంతాల్లో సుమారు 250 మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగుల పున్నారావు, పార్టీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దివి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

హతుడి కుటుంబానికి ఆర్థికసాయం

కొల్లూరు, న్యూస్‌టుడే: ఇటీవల హత్యకు గురైన దంతాల శివరామకృష్ణ కుటుంబాన్ని పోతార్లంకలోని ఆయన నివాసం వద్ద జనసేన మండల కన్వీనర్ బొందలపాటి చలమయ్య కార్యకర్తలతో కలిసి పరామర్శించి రూ. 58వేలు ఆర్థిక సహాయం అందించారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో కష్టాల్లో ఉన్న ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జనసేన నాయకులు ఈమని మణికంఠ, మత్తి నాగరాజు, సుంకర సాయికిరణ్, మత్తి నాని పాల్గొన్నారు.

వేణుగోపాల్ ఎంపికపై హర్షం

చెరుకుపల్లి న్యూస్‌టుడే: అర్చక సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నారాయణం వేణుగోపాల్ ఎన్నిక కావటంపై డివిజన్‌లోని అర్చక సేవాసంఘ నాయకులు, బ్రాహ్మణ సేవా సంఘాల సమాఖ్య నాయకులు, అర్చకులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అర్చక సంఘ, బ్రాహ్మణ సేవాసంఘాల సమాఖ్య నాయకులు మాట్లాడుతూ వేణుగోపాల్ నేతృత్వంలో సంఘం మరింత క్రియాశీలకం కావాలని ఆకాంక్షించారు.

స్వచ్ఛ గ్రామాలుగా అభివృద్ధి చెందాలి

బాపట్ల, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీలు స్వచ్ఛ గ్రామాలుగా ప్రగతి పథంలో పయనించాలని ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాల ఏడీ ఎంఎస్ బేగ్ అన్నారు. కావూరివారిపాలెంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శన నిర్వహించి ఫ్లకార్డులతో వీధుల్లో తిరిగి తక్కువ ఖర్చుతో పోషకాహారం తయారీ, పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. ఎన్‌ఎస్ఎస్ అధికారులు విమల, బ్లెస్సీ సాగర్, గౌతమి, ఫణీంద్రకుమార్ పాల్గొన్నారు.

పాఠశాల కరస్పాండెంట్ మృతికి సంతాపం

రాజేశ్వరరావు
(పాతచిత్రం)

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని శృంగారపురంలో అన్నం రంగమ్మ ఎయిడెడ్ పాఠశాల కరస్పాండెంట్ అన్నం రాజేశ్వరరావు అనారోగ్యంతో ఆదివారం కన్నుమూశారు. ఆయన మృతిపై మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్, పురపాలక మాజీ ఛైర్‌పర్సన్ జిట్టా ప్రమీలారాణి, జనసేన జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసికుమారి, పలువురు పట్టణ ప్రముఖులు సంతాపం తెలిపారు. పాఠశాల ద్వారా వేల మందికి విద్య అందించారని కొనియాడారు.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

డయల్ యువర్ ఆర్టీసీ డీఎంకు విశేష స్పందన

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

ప్రయాణికుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్న డిపో మేనేజర్ రాజశేఖర్, వివరాలు నమోదు చేసుకుంటున్న అధికారులు

ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెనాలి ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ.రాజశేఖర్ తెలిపారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన డయల్ యువర్ ఆర్టీసీ డీఎం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. తెనాలి, పొన్నూరు, వేమూరు, బాపట్ల నియోజకవర్గాల నుంచి ప్రయాణికులు ఫోన్ ద్వారా సమస్యలు, సూచనలు తెలియచేశారు. అసిస్టెంట్ మేనేజర్ ఐ.జె.ప్రసాద్, అసిస్టెంట్ ఇంజినీర్ ఎన్.ఏ.నాయక్, కార్యాలయ సూపరింటెండెంట్ ఎమ్.కల్యాణి వివరాలు నమోదు చేసుకున్నారు. ప్రయాణికుల ప్రశ్నలకు డీఎం ఈ కింది విధంగా సమాధానాలు ఇచ్చారు.

అదనపు బస్సులు అవసరం

ప్రశ్న: తెనాలి నుంచి గుంటూరు, విజయవాడ ప్రాంతాలకు ఉదయం, రాత్రి సమయంలో రద్దీ అధికంగా ఉంటుంది. అదనపు బస్సులు ఏర్పాటు చేయాలి. **-సుధాకర్, హకీంజాని, తెనాలి, నరేంద్ర, కొల్లిపర**

సమాధానం: అదనపు బస్సులు ఏర్పాటు చేస్తాం.

ప్రశ్న: తెనాలి-గుంటూరు నడుమ గతంలో నాన్‌స్టాప్ బస్సులు నడిచేవి. కొంత కాలం కిందట వాటిని ఆకస్మికంగా నిలిపి వేశారు. కనీసం ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో అయినా తిరిగి ఏర్పాటు చేయండి. - చంద్రశేఖర్, నారాయణమూర్తి, తెనాలి

సమాధానం: త్వరలో కొత్త బస్సులు రానున్నాయి. వచ్చిన తర్వాత ఏర్పాటు చేస్తాం.

గుంటూరు మీదుగా హైదరాబాద్‌కు ఒక్కటీ లేదు

ప్రశ్న: తెనాలి నుంచి గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాలగూడెం మీదుగా ఒక్క ఆర్టీసీ బస్సు కూడా లేదు. హైదరాబాద్ బస్సులన్నీ విజయవాడ మీద నుంచే తిప్పుతున్నారు. ఈ మార్గంలో కూడా బస్సు ఉంటే నడుమ ఉన్న అనేక ఊర్లకు వెళ్లే వారికి సౌకర్యంగా ఉంటుంది. **- నాగేశ్వరరావు, తెనాలి**

సమాధానం: ఉన్నతాధికారులకు తెలియజేసి బస్సు ఏర్పాటు చేయిస్తాం

ప్రశ్న: తెనాలి-హనుమాన్‌పాలెం, తెనాలి-ఆలపాడు బస్సులు ఊర్ల లోపలి నుంచి గత కొద్ది రోజులుగా వెళ్లటం లేదు. నేరుగా ప్రధాన దారుల మీద నుంచి వెళ్లిపోతున్నాయి. **-శిరీష, హనుమాన్‌పాలెం, దీపక్, మోపర్రు**

సమాధానం: సత్వరం ఈ రెండు బస్సులు ఆయా మార్గాల్లో గతంలో మాదిరిగానే ఊర్ల లోపలి నుంచి వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటాం.

ప్రశ్న: తెనాలి నుంచి తిరుపతి, బాపట్ల, మచిలీపట్నం, కొత్తూరులంక, గుంటూరు విజ్ఞాన్ కళాశాలకు, ఆలూరుకు, ఇంటూరు మీదుగా పొన్నూరుకు బస్సులు ఏర్పాటు చేయాలి. –సత్యనారాయణ, గౌసియా, హరి, కృపాచారి–తెనాలి, జి.ఎస్.రావు, అనిల్‌కుమార్, శ్రీనివాస్–కనిగిరి లంక. గౌతమ్ బాబు, బాపట్ల, సుబ్రహ్మణ్యం, ఖాజీపాలెం. రమణమూర్తి, ఖాజామొహిద్దీన్, పొన్నూరు

సమాధానం: ప్రయాణికుల సూచనలు, అవసరాలను ఉన్నతాధికారులకు తెలియజేస్తాం. త్వరలో తెనాలి డిపోకు కొత్త బస్సులు రానున్నాయి. వాటిల్లో కొన్నింటిని ఈ మార్గాల్లో ఏర్పాటు చేయటానికి ప్రయత్నిస్తాం.

రోడ్డు ప్రమాదంలో చిరుద్యోగి మృతి

రాజేష్‌బాబు
(పాత చిత్రం)

పొన్నూరు, న్యూస్‌టుడే: రెండు ఆటోలు ఢీకొన్న ఘటనలో చిరు ఉద్యోగి మృతి చెందిన సంఘటన పొన్నూరు పట్టణ పరిధి జీబీసీ రహదారిలో ఆదివారం చోటు చేసుకుంది. అర్బన్ పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. తెనాలి మండల పరిధి సంగం జాగర్లమూడి గ్రామానికి చెందిన జిలపోగుల రాజేష్‌బాబు (32) బాపట్ల మండల పరిధి ఈతేరు గ్రామంలోని నిర్మల గ్యాస్ ఏజెన్సీలో పనిచేసేవాడు. ఆయనకు పొన్నూరు పట్టణ పరిధి నిడుబ్రోలుకు చెందిన కరుణతో ఎనిమిదేళ్ల కింద వివాహమైంది. వీరికి కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆదివారం విధులు ముగించుకుని ఆటోలో పొన్నూరుకు బయలుదేరారు. శాంతినగర్ అడ్డరోడ్డు వద్దకు రాగానే ఆటోను బాపట్ల వైపు వెళుతున్న మరో ఆటో వేగంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రాజేష్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన ఆటో ఆగకుండా వెళ్లిపోయింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పొన్నూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అర్బన్ సీఐ రవి కిరణ్ తెలిపారు.

క్రైం కార్నర్

గేదెల దొంగ పోలీసులకు అప్పగింత

బాపట్ల పట్టణం, న్యూస్‌టుడే : పట్టణంలో దరివాద కొత్తపాలెంనకు చెందిన పాడి రైతులు కొందరు రైలు పట్టాలకు అవతలివైపు గేదెలను కట్టి ఉంచారు. శనివారం అర్ధరాత్రి ఇదే ప్రాంతానికి చెందిన అరవ శ్రీనివాసరెడ్డి గేదెలను ఆటోల్లో ఎక్కిస్తుండగా శబ్దం రావటంతో స్థానికులు అతన్ని పట్టుకుని గ్రామీణ పోలీసులకు అప్పగించారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు సీఐ గంగాధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శ్రీనివాసరెడ్డి గత మూడేళ్లుగా దొంగిలించిన గేదెలను పెదనందిపాడు శివారు, చినగంజాం ప్రాంతాల్లో రూ.70వేల నుంచి రూ.లక్ష వరకు విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు సమాచారం.

ఆయిదుగురు జూదరుల అరెస్టు

చందోలు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం పంచాయతీ పరిధి మండేవారిపాలెం శివారున తెనాలి డ్రెయిన్ కట్టపై పేకాడుతున్న ఆయిదుగురిని అరెస్టు చేసినట్లు చందోలు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. వారి నుంచి రూ.2,550 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

జూద స్థావరంపై దాడి

నిజాంపట్నం, న్యూస్‌టుడే: నిజాంపట్నం బీచ్ రోడ్డులో జూద స్థావరంపై పోలీసులు ఆదివారం రాత్రి దాడులు చేశారు. ఎస్సై కె.తిరుపతిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో పేకాడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.21,290 నగదు స్వాధీనం చేసుకున్నారు. జూదరులను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గుర్తుతెలియని పురుషుడి మృతదేహం

నిజాంపట్నం, న్యూస్‌టుడే: నిజాంపట్నం బీచ్ ఒడ్డుకు గుర్తుతెలియని పురుషుడి మృతదేహం కొట్టుకొచ్చిందని ఎస్సై కె.తిరుపతిరావు తెలిపారు. మృతుడి వయసు సుమారు 30ఏళ్లుగా ఉంటుందని భావిస్తున్నారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? వేంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలో భూగర్భకాలువపై వేసిన మూతలు మూడు చోట్ల పగిలిపోయాయి. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. రాత్రివేళ భారీ వాహనాలు వచ్చిన సమయంలో పక్కకు వచ్చే క్రమంలో ద్విచక్రవాహనాలు ఈ గుంతల్లో ఇరుక్కుపోతున్నాయి. **- బి.శ్రీనివాసరావు, స్థానికుడు**

✓ వాటిని పరిశీలించి ఇబ్బందుల్లేకుండా చూస్తాం.
- శవనం రాజశేఖరరెడ్డి, పంచాయతీ కార్యదర్శి, వేటపాలెం

? మేదరమెట్ల బస్టాండ్ సెంటర్ సమీపంలో సెంట్రల్ లైటింగ్ పనిచేయడంలేదు. సమస్యను పరిష్కరించగలరు.
-వెంకటేష్, మేదరమెట్ల

✓ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తాం.
- లక్ష్మీకాంత్, పంచాయతీ కార్యదర్శి, మేదరమెట్ల

? ద్రైవాలరావూరు ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం సమీపంలో విద్యుత్తు తీగలు కిందకు వేలాడుతున్నాయి. సమస్యను పరిష్కరించగలరు.
- అశోక్, ద్రైవాలరావూరు

✓ ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు తీగలకు మరమ్మతులు చేయిస్తాం.
- ఎం.శ్రీనివాసరావు, ఏఈ, కొరిశపాడు మండలం

– మేదరమెట్ల, న్యూస్‌టుడే

తుమ్మచెట్ల కొమ్మల తొలగింపు

స్పందనకు స్పందన

చినగంజాం, న్యూస్‌టుడే : సోపిరాల నుంచి చినగంజాం సచివాలయం-2కు వెళ్లే సిమెంటు రోడ్డు పక్కన తుమ్మచెట్లు పెరిగాయి. వాటి కొమ్మలు రోడ్డుపైకి వాలాయి. వీటివల్ల వాహన చోదకులకు ఇబ్బందిగా ఉందని పరిష్కరించండని స్థానికులు సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై శనివారం వార్త ప్రచురితమైంది. స్పందించిన గ్రామ కార్యదర్శి ఆళ్ల మస్తాన్‌రావు పంచాయతీ కార్మిక సిబ్బందిని పంపించి తుమ్మచెట్ల కొమ్మలను తొలగించారు.

60 మందికి భాజపా సభ్యత్వం

జాగర్లమూడివారిపాలెం (జే పంగులూరు), న్యూస్‌టుడే: భాజపా ప్రకటించిన విధంగా గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయనున్నట్లు నేత జాగర్లమూడి యల్లమందరావు అన్నారు. జే పంగులూరు మండలం జాగర్లమూడివారిపాలెంలో ఆదివారం మన్‌కీ బాత్‌కి హాజరయ్యారు. గ్రామానికి చెందిన 60మంది భాజపా సభ్యత్వం స్వీకరించారు. యల్లమందరావు, శ్రీరామ్మూర్తి, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

చీరాల ఎక్సైజ్ సీఐగా నాగేశ్వరరావు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: చీరాల ఎక్సైజ్ సీఐగా పి.నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈయన యర్రగొండపాలెం నుంచి బదిలీపై వస్తున్నారు. సెబ్‌ను ప్రభుత్వం రద్దు చేయడంతో ఇప్పటి వరకు దానికి సీఐగా ఇక్కడ పనిచేసిన కర్నె పిడుగురాళ్లకు బదిలీ అయ్యారు.

సందర్శకుల్లేరు.. వాహనాలే!

ఆ పార్కులో.. పచ్చదనంతో కళకళలాడాల్సిన ప్రాంతాలు చిల్లచెట్లతో నిండిపోయాయి.. సందర్శకులు తిరగాల్సిన చోటును వాహనాలు ఆక్రమించాయి. అధికారుల పర్యవేక్షణ లేక అధ్వానంగా తయారై.. రూపురేఖలే మారాయి.. ప్రస్తుతం దీనివైపు ఎవరూ చూడని స్థితి నెలకొంది. ఇదీ వేటపాలెంలోని పంచాయతీ పార్కు దుస్థితి.

అధ్వానంగా వేటపాలెం పంచాయతీ పార్కు

వినియోగంలోకి తీసుకురావాలని ప్రజల విజ్ఞప్తి

వేటపాలెం, చీరాల అర్బన్, న్యూస్‌టుడే: వేటపాలెం రైల్వేస్టేషనుకు వెళ్లే రోడ్డులో దాదాపు 30 సెంట్ల స్థలంలో పరణం శేషాచలం నాయుడు పేరుతో వారి కుటుంబ సభ్యులు 1935లో పార్కు నిర్మించారు. ఆరోజుల్లో వార్తలు వినడానికి రేడియో సౌకర్యం కల్పించడంతో విశ్రాంత ఉద్యోగులు, పురప్రముఖులు సాయంత్రానికి ఇక్కడికి వచ్చేవారు. వీరందరు కూర్చోవడానికి వీలుగా సిమెంటు బల్లలు ఏర్పాటు చేశారు. ఇలా కొన్నేళ్లపాటు నిర్వహణ బాధ్యతలు చూసిన తరువాత పంచాయతీకి అప్పగించడంతో పరణం శేషాచల నాయుడు బాలల పార్కుగా నామకరణం చేశారు. నాటి నుంచి పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించేవారు. దీని కోసం ప్రత్యేకంగా వాచ్‌మెన్ని నియమించి, అందులో మొక్కలు పెంచేవారు. సాయంత్రానికి దాని తాళం తీసి రేడియో పెట్టేవారు. ఇలా రాత్రి తొమ్మిది గంటల వరకు ఇందులో సందర్శకులతో పాటు చిన్నారులు ఆడుకునేవారు.

చిల్లచెట్లతో నిండిన పార్కు

డ్రెయినేజీ నిర్మాణంతో గోడ తొలగింపు

పార్కుకు నాలుగు వైపుల ప్రహరీ ఉండేది. 2019లో మురుగు కాలువలు నిర్మించే సమయంలో దీనికి రోడ్డువైపు ఉన్న గోడను తొలగించారు. అంతే ఆనాటి నుంచి పార్కుకి గ్రహణం పట్టింది. ఎదురుగా పోలీసుస్టేషను ఉండడంతో వివిధ కేసుల్లో చిక్కిన వాహనాలు అందులో పెడుతున్నారు. ఇంకేముంది అది కాస్తా వాటితో సగం వరకు నిండిపోయింది. దీంతో పంచాయతీ అధికారులు దీని గురించి పట్టించుకోవడం మానేశారు. ఇప్పుడు ఇందులో చిల్లచెట్లు దట్టంగా పెరిగాయి. ఫలితంగా పార్కు రూపురేఖలు మారిపోయాయి.

వివిధ కేసుల్లో చిక్కిన వాహనాలు ఇలా..

సేద తీరుదామంటే..

దాదాపు 16 వేల మంది జనాభా గల వేటపాలెంలో ఇదొక్కటే పార్కు. సాయంత్రం వేళ చిన్నలు, పెద్దలు సేదతీరడానికి ఒకప్పుడు అవకాశం ఉండేది. ఇప్పుడు అది కాస్తా లేకపోవడంతో ఎక్కడ కూర్చోవాలో తెలియక చాలా మంది పెద్దలు ఇళ్లకే పరిమితం అవుతున్నారు. కొందరు రైల్వేస్టేషనుకు వెళుతున్నారు. పురపాలకం పరిధిలో పార్కుల అభివృద్ధికి అధికంగా నిధులు వ్యయం చేస్తున్నారు. దేశాయిపేట, రామన్నపేటలో ఉపాధి హామీ పథకం కింద అభివృద్ధి చేశారు. మండల కేంద్రమైన వేటపాలెంలో దాతలు కట్టించిన పార్కు అధ్వానంగా మారడంతో స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి బాగుచేసి, చిన్నారులు ఆడుకోవడానికి అవసరమైన వస్తువులు ఏర్పాటుచేసి వినియోగంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

వెంటాడుతున్న నిధుల సమస్య: శవనం రాజశేఖరరెడ్డి, పంచాయతీ కార్యదర్శి, వేటపాలెం

పంచాయతీలకు ఎన్నికలు లేకపోవడంతో ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సంఘ నిధులు పూర్తిగా నిలిచిపోయాయి. పార్కును అభివృద్ధి చేయాలంటే నిధుల సమస్య వెంటాడుతోంది. దీన్ని ప్రజల భాగస్వామ్యంతో పునరుద్ధరించాలనే ఆలోచనలో ఉన్నాం. త్వరలో దీనిపై కార్యాచరణ మొదలెడతాం. ప్రజలు సహకరించాలని కోరారు.

అక్రమ రవాణాకు అడ్డా

కొప్పరం (సంతమాగులూరు), న్యూస్‌టుడే: కొప్పరం-కొమ్మాలపాడు అనుసంధాన రహదారి అక్రమ రవాణాకు అడ్డాగా మారింది. అద్దంకి నియోజకవర్గం పరిధిలోని సంతమాగులూరు మండలంలో గురిజేపల్లి, బల్లికురవ మండలంలోని గ్రానైట్ గనులు, పాలిషింగ్ యూనిట్ల నుంచి బిల్లులు లేకుండా అక్రమంగా తరలించే గ్రానైట్ ముడిరాయి, గ్రానైట్ పలకల రవాణాకు ఈ మార్గం అడ్డాగా మారింది. వందల టన్నుల బరువున్న గ్రానైట్ ముడిరాయి, పలకలను నింపుకొని టర్బో లారీలు రాత్రిపూట ఇటుగా సరకును అక్రమ రవాణా చేస్తున్నాయి. దీంతో టర్బో లారీల ధాటికి రోడ్డు ధ్వంసమవుతోంది. తాజాగా ఆదివారం ఈ మార్గంలో సజ్జాపురం సమీపంలో గ్రానైట్ పలకల లారీ రహదారి అంచులో కూరుకుపోయింది. ధాటికి రోడ్డంతా ఛిద్రమైంది. దీన్ని బయటికి తీసే క్రమంలో పొక్లెయిన్ యంత్రాలు అక్కడ పని చేయడంతో రహదారి మరింత పాడైంది. ఈ పరిస్థితి తరచూ పునరావృతం అవుతుండటంతో స్థానిక గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసు, రవాణా, మైనింగ్, వాణిజ్య పన్నుల శాఖల అధికారులు తక్షణం స్పందించి చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

కొప్పరం-కొమ్మాలపాడు మార్గంలో రహదారి అంచులో కూరుకుపోయిన గ్రానైట్ పలకల లారీ

ఆటో సంఘం నూతన కార్యవర్గ ఎంపిక

అద్దంకి, న్యూస్‌టుడే: పట్టణ ఆటోవర్కర్స్, ఓనర్స్ అసోసియేషన్ ఆదివారం ఆవిర్భవించింది. శింగరకొండ రహదారిలోని విద్యుత్తు కార్యాలయం ఎదుట గల ఖాళీ ప్రదేశానికి చేరిన సుమారు 250 మంది కార్మికులంతా కలిసి సంఘ బాధ్యుల్ని ఏకగ్రీవంగా ఎంపిక చేసుకున్నారు. సంఘ అధ్యక్షుడిగా ఎన్టీఆర్ నగర్‌కు చెందిన నాగిపోగు చక్రవర్తి, కార్యదర్శిగా బత్తుల చంద్రశేఖర్, కోశాధికారిగా చుండూరి శ్రీనివాసరావుతో పాటు ఉపాధ్యక్షులుగా దాసరి బుల్లెయ్య, అన్నం నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శులుగా సురబి రాంబాబు, దొండపాటి రాజ, సంయుక్త కోశాధికారిగా దాసరి సిలోమాన్ మరో ముగ్గురు సభ్యులతో కూడిన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. నూతన కమిటీని తెదేపా నేతలు సందిరెడ్డి రమేష్, పూనూరి నరేంద్ర అభినందించారు.

శింగరకొండ రోడ్డులో సమావేశమైన ఆటోవర్కర్లు, యజమానులు

మార్టూరు యువకుడికి డాక్టరేట్

మార్టూరు, న్యూస్‌టుడే: న్యాయవిద్య అభ్యసించి ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధన విద్యార్థిగా అభ్యాసన సాగించిన తనకు వర్సిటీ డాక్టరేట్ ప్రకటించినట్లు మార్టూరు నేతాజీనగర్‌కు చెందిన గోగులమూడి శ్రీమన్నారాయణ తెలిపారు. వాయుకాలుష్యం, భారతీయ చట్టాలు, ప్రభుత్వ విధానాలు అనే అంశంపై చేసిన పరిశోధనకు ఇది వచ్చినట్లు చెప్పారు. సంబంధిత ధ్రువపత్రాలను రిజిస్ట్రార్ ఆచార్య ధనుంజయరావు తన కార్యాలయంలో అందజేసి, అభినందించినట్లు వెల్లడించారు. ఇప్పటికే శ్రీమన్నారాయణ ఆంధ్ర యూనివర్సిటీలో బీటెక్, ఎల్‌ఎల్‌బీ పూర్తిచేశారు.

కార్పొరేట్ వైద్య సేవల చేరువే ఏలూరి లక్ష్యం

కారంచేడు (మార్టూరు), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్యసేవలు చేరువ చేయాలనే సంకల్పంతో మెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయడం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు ప్రజాసేవపై ఉన్న మక్కువను వెల్లడిస్తోందని జనసేన నియోజకవర్గ బాధ్యుడు పెదపూడి విజయ్‌కుమార్ అన్నారు. కారంచేడు మండలం స్వర్ణలో ఏలూరి ఛారిటబుల్ ట్రస్టు, ఆస్టర్ రమేశ్ ఆసుపత్రి సంయుక్త సౌజన్యంతో ఆదివారం మెగా వైద్యశిబిరం నిర్వహించారు. సమీపగ్రామాల ప్రజలు ఉదయం 8 గంటల నుంచే బారులు తీరడంతో వైద్యులు ఎముకలు, కీళ్లు, గుండె, ఊపిరితిత్తులు, మెదడు, నరాలు, సాధారణ వ్యాధులకు వైద్య సేవలందించారు. షుగర్, బీపీ, ఈసీజీ వంటి పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రమేశ్ ఆసుపత్రి వైద్యులు భరత్ చంద్ర, అనిత, ఎల్.రామారావు, అరుణ్, బాలభాస్కర్, రాజు, శుభలు రోగులను చూశారు. తొలుత ఏలూరి నాగేశ్వరరావు, ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలువేసి నియోజకవర్గ తెదేపా నేతలు నివాళులర్పించారు. నాయకులు తిరుమలశెట్టి శ్రీహరి, ఖాసిం, నాయుడు హనుమంతరావు, పోద వీరయ్య, చిన్న నారాయణ, శంకర్‌శెట్టి చిరంజీవి, సాగిరి శ్రీనివాసరావు, బలరాం, ధూళిపాల వెంకటస్వామి, సురేంద్రబాబు, సుబ్బారావు, ఆదినారాయణ పాల్గొన్నారు.

ఎన్టీఆర్, నాగేశ్వరరావు చిత్రపటాలకు నివాళులర్పించి శిబిరాన్ని ప్రారంభిస్తున్న తెదేపా నేతలు

నేడు చీరాల, అద్దంకి మున్సిపల్ సమావేశాలు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: మున్సిపల్ అత్యవసర సమావేశం సోమవారం స్థానిక కౌన్సిల్ సమావేశం హాలులో ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన జరగనున్నట్లు కమిషనరు కె.చక్రవర్తి తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి కౌన్సిలర్లు, అధికారులు హాజరుకావాలని కోరారు.

అద్దంకి, న్యూస్‌టుడే : అద్దంకి పురపాలక సాధారణ సమావేశం సోమవారం జరుగుతుందని కమిషనర్ డి.రవీంద్రబాబు తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే సమావేశానికి సంబంధించి 14 అంశాలతో కూడిన అజెండా ప్రతులను కౌన్సిలర్లు, అధికారులకు అందించారు.

యద్దనపూడిలో వానజల్లులు

యద్దనపూడి, న్యూస్‌టుడే: యద్దనపూడి- పోలూరు మార్గంలో ఆదివారం ఆకాశం ఒక్కసారిగా మేఘావృతమై వాన జల్లులు కురిశాయి. రబీ సాగుకు వానజల్లులు అవసరమని, ఎదురుచూస్తున్నట్లు అన్నదాతలు తెలిపారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

పర్చూరు(మార్టూరు),మార్టూరు, న్యూస్‌టుడే: శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మార్టూరు సీఐ ఎం.శేషగిరిరావు, పర్చూరు ఎస్సై మాల్యాద్రి హెచ్చరించారు. ఆదివారం ఆయా స్టేషన్ల పరిధిలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

సంతమాగులూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా రౌడీషీటర్లు మంచిగా మసలుకోవాలని ఎస్సై ఎం.పట్టాభిరామయ్య రౌడీషీటర్లను హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆదివారం వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా అంధత్వ నివారణ సంస్థ, పెదకాకాని శంకర్ నేత్రాలయం ఆధ్వర్యంలో ఎన్నారై డాక్టరు చుండూరి నాగేశ్వరరావు లలిత దంపతుల సహకారంతో ఆదివారం ఎన్‌వీఆర్ అండ్ ఎస్‌జేఆర్ కల్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. దాదాపు 430 మందికి పరీక్షలు చేయగా 96 మందిని శస్త్రచికిత్సల కోసం గుర్తించారు. వీరిలో 30 మందిని ఆపరేషన్ల నిమిత్తం గుంటూరు తరలించారు. మిగిలిన వారికి రెండురోజుల్లో చికిత్స చేయనున్నారు. నిర్వాహకులు శ్రీరాం సురేష్, శ్రీరాం వేణుగోపాలరావు, రత్నాకర్, మంచికంటి వెంకటేశ్వరరావు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

నాగేంద్రుడికి విశేష పూజలు

భీమవరం(ఇంకొల్లు), న్యూస్‌టుడే: భీమవరం సమీపంలోని నీలాయకుంట దగ్గర నాగేంద్రస్వామికి ఆదివారం విశేషపూజలు జరిగాయి. గుడిని ఆనుకుని ఉన్న పుట్టలో భక్తులు పాలుపోశారు. సత్రంలో పొంగళ్లు పొంగించి మొక్కులు తీర్చుకున్నారు. పిల్లలకు తలనీలాల సమర్పించి, చెవిపోగులు కుట్టించే కార్యక్రమాలు జరిగాయి. సంతానలేమితో బాధపడుతున్న దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

విద్యార్థులకు చేయుతనివ్వటమే లక్ష్యం

చీరాల, న్యూస్‌టుడే: పేద విద్యార్థులకు చేయూతనివ్వటమే లక్ష్యంగా ఆవోపా ల్యాప్‌టాప్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు మారుటూరి రాఘవేంద్రరావు తెలిపారు. ఒకేసారి పెద్ద మొత్తం చెల్లించి ల్యాప్‌టాప్‌లు కొనుగోలు చేయటం పేద విద్యార్థులకు కష్టమైన విషయమన్నారు. అటువంటి వారికి సులభరీతిలో వడ్డీ లేకుండా బీటెక్ పూర్తయ్యే లోపు తిరిగి చెల్లించేలా అవకాశం కల్పించామని రాఘవేంద్రరావు చెప్పారు. అనంతరం ఐదుగురు విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేశారు. కార్యక్రమంలో ఎంవీ సుబ్బారావు, వలివేటి మురళీకృష్ణ, కె.ఏకాంబరేశ్వరబాబు, వెంకట రామయ్య, కోట రమేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ కులగణన చేయాలి

చీరాల, న్యూస్‌టుడే : జనాభా దామాషా ప్రకారం బీసీలకు న్యాయం చేయాలని బీఎస్పీ నాయకులు డిమాండ్ చేశారు. బీఎస్పీ ఆధ్వర్యంలో బీసీ కులగణనపై వచ్చేనెల 9న విజయవాడలో జరిగే మహాధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. గడియార స్తంభం కూడలిలోని పులే విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో నాయకులు కె.మార్కు, గొర్రెపాటి రవికుమార్, డి.భాస్కరరావు, భగత్‌సింగ్ తదితరులు మాట్లాడుతూ బీసీలకు రక్షణ చట్టం తెస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వెంటనే ఆ హామీ నిలుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఊటుకూరి వెంకటేశ్వర్లు, పుల్లయ్య, వంశీ, బాజీ, షరీఫ్, సుధాకర్, జిలాని తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇంకొల్లు బస్‌స్టేషన్‌పై ప్రత్యేక నిఘా

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు బస్ స్టేషన్‌పై ప్రత్యేక నిఘా పెట్టినట్లు సీఐ రమణయ్య తెలిపారు. ఆదివారం బస్‌స్టేషన్ను ఆయన సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు నిత్యం నాలుగు వేల మంది ప్రయాణిస్తుంటారన్నారు. వీరి భద్రతకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రయాణికులు ఎక్కువ మంది వేచివుండే ఉదయం, సాయంత్రం వేళల్లో పోలీసుల నిఘా ఉంటుందని చెప్పారు. నిఘా కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, అనుమానిత వ్యక్తుల గురించి వివరాలు సేకరిస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వేగ నియంత్రణ పాటించకుండా వాహనాలు నడిపేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్‌స్టేషన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కంట్రోలర్ బాబుకు వివరించారు.

బస్‌స్టేషన్ ఆవరణ పరిశీలిస్తున్న సీఐ రమణయ్య

పుస్తక పఠనం అలవాటుగా చేసుకుంటే మంచిది

అద్దంకి: నిరంతరం పుస్తక పఠనం అలవాటుగా చేసుకుంటే మంచిదని రోటరీక్లబ్ పూర్వ సహాయ గవర్నర్ వీరవల్లి సుబ్బారావు (రుద్రయ్య) అన్నారు. సృజన సాహిత్య సమావేశం ఆదివారం అద్దంకి బంగ్లారోడ్డులోని చిన్ని శాంతయ్య-పిచ్చమ్మ సేవాసదన్‌లో నిర్వహించారు. పలువురు సాహిత్యాభిమానులు తమ కవితల్ని చదివి వినిపించారు. అనంతరం గాడేపల్లి దివాకర్‌దత్తు, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి దంపతుల్ని సత్కరించారు. పట్టణానికి చెందిన సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

దివాకర్ దత్తు దంపతుల్ని సత్కరిస్తున్న సృజన బాధ్యులు

గుంతలు పూడ్చివేత

ఈనాడు స్పందన

అద్దంకి, న్యూస్‌టుడే: 'ఈనాడు'లో ఈనెల 2న ప్రచురితమైన 'గుండ్లకమ్మ వంతెనపై గుంతలు' కథనానికి ర.భ.శాఖ అధికారులు స్పందించారు. అద్దంకి పట్టణం భవానీ కూడలితో పాటు గుండ్లకమ్మ వంతెనపై ఏర్పడిన గోతలు పూడ్చే ప్రక్రియను ఆదివారం ప్రారంభించినట్లు ఏఈ శివన్నారాయణ తెలపారు.

కంకర పోసి పూడ్చుతున్న గుంతలు

3 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాంలోని శ్రీ భూ సమేత భావనారాయణ స్వామి ఆలయంలో 17వ వార్షిక బ్రహ్మోత్సవ పూజలు అక్టోబరు 3 నుంచి వారం రోజుల పాటు జరుగుతాయని కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వలివేటి శివనారాయణ, రామానుజం, విశ్వనాథబాబు తెలిపారు. 3న అంకురారోహణ, 4 నుంచి రోజూ ఉదయం పూజలు సాయంత్రం శేషవాహనంపై శ్రీవారి గ్రామోత్సవం, 5న హనుమద్వాహనంపై, 6న గజవాహనంపై, 7న గరుడ వాహనంపై, 8న అశ్వవాహనంపై గ్రామోత్సవాలు ఉంటాయని చెప్పారు. 9న అన్న ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. కార్యక్రమాల్లో భక్తులు పాల్గొనాలని కోరారు.

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

కారంచేడు(మార్టూరు): కారంచేడులో వేంచేసియున్న వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో వచ్చే నెల 3వ తేదీ నుంచి 12 వరకు శ్రీదేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు అమరా ఆంజనేయులు, మువ్వల కాశీవిశ్వనాథం తెలిపారు.

తెగిన తీగలు.. తప్పిన ప్రమాదం

అద్దంకి, న్యూస్‌టుడే: నామ్ రహదారిలో శనివారం రాత్రి విద్యుత్తు తీగలు తెగాయి. ఆ సమయంలో సరఫరా లేకపోవటంతో పెద్ద ప్రమాదం తప్పింది. గణేష్ నిమజ్జనం సందర్భంగా భారీ విద్యుద్దీపాల నడుమ శోభాయాత్ర జరుగుతున్న సమయంలో పాత పెట్రోలు బంకు వద్దకు రాగానే విగ్రహానికి అడ్డుగా ఉన్న విద్యుత్తు తీగలు కిందపడ్డాయి. ముందస్తు చర్యల్లో భాగంగా విద్యుత్తు సిబ్బంది సరఫరా నిలిపివేయడంతో ఎలాంటి నష్టం వాటిల్లకపోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

గంగవరంలో నేడు ఏచూరి సంస్మరణ సభ

గంగవరం (ఇంకొల్లు): గంగవరంలో ఈనెల 30న సీపీఎం నేత సీతారాం ఏచూరి సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కందిమళ్ల రామకోటేశ్వరరావు తెలిపారు. గ్రామంలోని మంచాల వెంకటరామయ్య రంగమ్మ కల్యాణ మండపంలో ఉదయం 11గంటలకు సభ ప్రారంభమవుతుందని చెప్పారు.

హుండీలో నగదు చోరీ

కారంచేడు(మార్టూరు): కారంచేడు కాల్వకట్ట సెంటర్‌లోని ఆంజనేయస్వామి గుడిలో గుర్తుతెలియని వ్యక్తులు హుండీ పగలగొట్టి నగదు దోచుకెళ్లిన సంఘటన ఆదివారం వెలుగుచూసింది. శనివారం అర్ధరాత్రి దొంగలు ఈ చోరీకి పాల్పడినట్లు స్థానికులు భావిస్తున్నారు. దీనిపై స్థానిక స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

వేటపాలెం, న్యూస్‌టుడే: కొత్తపేటకు చెందిన ఆలీబా(35) గత శుక్రవారం తన ద్విచక్ర వాహనంపై బయలు దేరిన కొద్దిసేపటికి ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. దీంతో గాయాలైన ఇతడ్ని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో బోల్తా.. నలుగురికి స్వల్ప గాయాలు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: చినగంజాం మండలం ఆడవివీధి పాలేనికి చెందిన శ్రీనివాసరెడ్డి ఆదివారం తన కుటుంబ సభ్యులతో కలిసి బాపట్లలో ఓ శుభ కార్యక్రమానికి హాజరై సాయంత్రం తిరిగి వస్తున్నారు. ఆటో చీరాల-వేటపాలెం బైపాస్ రోడ్డులో కొత్తపేట వద్ద ఉన్న మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయానికి సమీపంలో అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం చీరాల వైద్యశాలకు తరలించారు.

ఎద్దును కారు ఢీకొన్న సంఘటనలో ఒకరికి..

కొమ్మాలపాడు(సంతమాగులూరు),న్యూస్‌టుడే: నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారిలో కొమ్మాలపాడు వద్ద హైదరాబాద్ నుంచి కందుకూరు వెళుతున్న కారు అదుపు తప్పి ఎద్దును ఢీకొంది. ఈసంఘటనలో కారులో ఉన్న ముగ్గురిలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడ్ని నామ్ అంబులెన్స్‌లో నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు. రోడ్డు మధ్యలో పడిపోయిన ఎద్దును, ధ్వంసమైన కారును రహదారి పర్యవేక్షణ సిబ్బంది యంత్రాల సాయంతో పక్కకు తొలగించారు.

వినాయక నిమజ్జన మహోత్సవ ఆహ్వానము

నేడు ది: 30-09-2024 అనగా సోమవారం సాయంత్రం 3 గం॥లకు నాగులపాడు తెలుగుయువత అధ్వర్యంలో వినాయక నిమజ్జనం మహోత్సవము భారీగా జరుగును. కావున తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, భక్తులు వేలాదిగా హాజరయి జయప్రదం చేయగలరు.

ఇట్లు
పెంట్యాల రామాంజనేయులు
నాగులపాడు తెలుగుయువత

यूनियन बैंक Union Bank
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
(భారత ప్రభుత్వరంగ సంస్థ) పామూరు బ్రాంచ్, సత్యనారాయణస్వామి గుడి ఎదురుగా,
నెల్లూరు రోడ్డు, పామూరు, ప్రకాశం జిల్లా-523108. టెలిఫోన్ నెం.8886172119.
ఇ-మెయిల్: ubin0804436@unionbankofindia.com

స్వాధీనత ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 యొక్క రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా, **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (యాక్టు 54/2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు)/ హామీదారు(లు)/సహ-హామీదారు(లు): **1) మెస్సర్స్ శ్రీ బాలాజీ మినరల్స్ (ఋణగ్రహీత), ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీమతి గోను సరళమ్మ & శ్రీమతి పులి వినీల,** ఎస్.నెం.440, మెయిన్ రోడ్డు, రెడ్డిగారిపల్లి, చంద్రశేఖరపురం, ప్రకాశం జిల్లా-523211. **2) శ్రీమతి గోను సరళమ్మ (మేనేజింగ్ పార్టనర్), భర్త:** చంద్రశేఖర్ రెడ్డి, 2-48, కోవిళంపాడు, ప్రకాశం జిల్లా-523112. **3) శ్రీమతి పులి వినీల (పార్టనర్), తండ్రి:** నాగేంద్ర రెడ్డి, 9-222, పులివెంకటరెడ్డి వారి వీధి, 9వ వార్డు, కనిగిరి, ప్రకాశం జిల్లా-523230. **4) శ్రీమతి పాలకొల్లు శిరీష (హామీదారు), భర్త:** ప్రభాకర్ రెడ్డి, 7-7(1), మెయిన్ బజార్, తూర్పు పాలెం, పెద్దిరెడ్డిపల్లి పోస్ట్, నెల్లూరు జిల్లా-524236. వార్లను డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన బకాయి **రూ.48,56,256/- (అక్షరాల నలభై ఎనిమిది లక్షల యాభై ఆరు వేల రెండు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే)** చెల్లించమని కోరుతూ **తేది.09.05.2024** న **డిమాండ్ నోటీసును** జారీ చేయడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్సు 2002 రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని **తేది.24.09.2024** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఋణగ్రహీత'లు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, సదరు ఆస్తితో ఎవరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తితో జరిపే ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం వడ్డీ & ఖర్చులతో సహా **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జికి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

అం.ప్ర., ప్రకాశం జిల్లా, చంద్రశేఖరపురం మండలం, ముసునూరు రెవెన్యూ డివిజన్, రెడ్డివారిపల్లి గ్రామం మరియు గ్రామ పంచాయితీ, డోర్ నెం.2-48, సర్వే నెం.440, విస్తీర్ణం ఎ.2.53 సెంట్లు లేదా 12245.20 చ॥గ॥లలోని భూమి మరియు ఫ్యాక్టరీ భవనం అందు యావదాస్తి **మెస్సర్స్ శ్రీ బాలాజీ మినరల్స్ (ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీమతి గోను సరళమ్మ, భర్త: చంద్రశేఖర్ రెడ్డి & శ్రీమతి పులి వినీల, తండ్రి: నాగేంద్ర రెడ్డి)** వారికి చెందినది. హద్దులు: **తూర్పు:** మామిళ్ళపల్లి యానాది రెడ్డి భూమి, **దక్షిణం:** చావా రామచంద్ర రావు గారి భూమి, **పడమర:** సొంత నడక దారి, **ఉత్తరం:** మామిళ్ళపల్లి యానాది రెడ్డి గారి భూమి.
(రిజిస్టర్డ్ దస్తావేజు నెం.1085/2018, తేది: 05.03.2018)

తేది : 24.09.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : పామూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పామూరు బ్రాంచ్

RC.1574/2024-H5

O/o The Electoral Registration Officer, Krishna - Guntur Graduates'
Constituency & District Revenue Officer, Guntur.

ANNEXURE-A

PREPARATION OF ELECTORAL ROLLSFOR KRISHNA-GUNTUR GRADUATES' CONSTITUENCY OF ANDHRA PRDESH LEGISLATIVE COUNCIL

Notice under rule 31(3) of the Registration of Electors Rule,1960

(1) In pursuance of rule 31(3) of the Registration of Electors Rules, 1960 each of the Electoral Registration officers whose particulars appear in the FIRST SCHEDULE below calls upon every person entitled to be registered in the electoral roll of the constituency mentioned therein to send to, or deliver at, his office on or before the 6th November 2024 (Wednesday) at the latest an application in Form-18 appended to the Registration of Electors Rules, 1960 and reproduced in the second schedule below, for inclusion of his /her name.

(2) The application may also be sent to the Assistant Electoral Registration Officers/Designated Officers whose particulars are shown in the FIRST SCHEDULE below.

As the electoral rolls for the Graduates' Constituencies are required to be prepared afresh every time before an election, all persons whose names are included in the existing electoral rolls for these constituencies should also submit fresh applications in the prescribed form.

Qualifications:- Every person who is a citizen of India, is ordinarily resident in the constituency and for at least 3 years before 1st November 2024 (i.e. qualifying date) been either a Graduate of a University in the territory of India or in possession of an equivalent qualification is eligible to be included in the electoral roll. The list of the said equivalent qualifications is available with the officers mentioned in the First Schedule below as well as on the above website link "e-Registration-Council Constituency-Form-18". The period of three years shall be computed from the date on which the result of the qualifying degree examination was declared and published by the University or other authority concerned.

(3) The application in Form-18 (annexed at SECOND Schedule) must be duly supported by any one of the following forms of documentary evidence in all cases:-

(a) The degree, diploma (Inter+diploma 3 years course) or certificate in original granted by the University or Institution concerned or any copy thereof duly self attested and duly authenticated by any of the Additional Designated officers, who is of the rank of:- (a) Tahsildar; (b) Principals of the Govt. Degree Colleges/Inter Colleges; (c) Principals of the Govt. Girls Degree Colleges /Girls Inter Colleges; (d) Joint Block Development Officers of all Blocks (EO, PR&RD); (e) Executive Officers (Gazetted) (Panchayat Secretary-Gr.I) of Nagar Palikas /Panchayats; (f) All the Gazetted Officers of the District concerned (f) Notary Public (subject to verification); or

(b) A copy of an entry in the Government record or a certificate issued to a Graduate employee by the Gazetted Head of offices, in the prescribed format which is reproduced as THIRD SCHEDULE below, on the basis of entries in Government records in his custody or a copy entry in the record of the Statutory Body, corporation or public undertaking specifying the degree, diploma or certificate possessed by the claimant duly attested by the Head of the office concerned ;or

(c) An attested copy of the card of registration as registered Graduate issued by the University, a certified copy of the relevant entry in the list of registered Graduates' the Roll of Advocate, the register of Medical practitioners ,the register of Charted Accountants ,the register of Engineers maintained by Institute of Engineers etc ;or

(d) An affidavit by the claimant supported by a certificate from the Register of the University , or the Principal of a College affiliated to any University or from the Head of the Department of such College under whom he had studied.

(e) The mark sheet in original granted by the University or Institution concerned or any copy thereof duty self attested and duty authenticated by the Additional Designated Officer provided that there is clear indication there that claimant has passed the concerned examination.

(4) The eligible persons should apply for enrolment of their names in the prescribed From 18 along with supported documents listed in Para 3 above, as per the procedure given below:-

(a) In case where the applications are sent by post to the ERO/AERO /Designated Officer, the applicant has to enclose with his application, a copy of his degree/certificate/mark sheet duly self attested and duly authenticated by the Additional Designated Officer.

(b) In cases where the applicant directly submits his application in person before the Designation Officer duly appointed for the purpose, he will produce the original degree/certificate/mark sheet before the designated officer.

(5) Any application where the above procedure is not followed will be summarily rejected by the ERO as incomplete.

(6) Application in bulk (should not be more than 10 forms) whether submitted in person or by post, shall not be considered for inclusion by the ERO. However, the Head of the Institutions may forward the applications of all staff together. One member of a family may also submit the Form 18 of other members of the same family and may get the certificate verified by producing original certificates in respect of each member or submitting copies of supporting documents duly self attested by the applicant and duly authenticated by the Additional Designated Officer.

(7) It should be noted that any person who makes a statement or declaration in the application which is false and which he either knows or believes to be false, or does not believe to be true will be punishable under Section 31 of the Representation of People Act, 1950.

(8) Printed applications in Form-18 may be obtained from the Officers of ERO/AERO/Designated Officers. Manuscript, typewritten, Cyclostyled or privately printed forms or downloaded from the website will also be accepted.

FIRST SCHEDULE

Name of Constituency: KRISHNA- GUNTUR GRADUATES' CONSTITUENCY

Extent: Guntur, Palnadu, Bapatla (Part), Krishna, NTR & Eluru (Part) Districts

Sl. No	Particulars of the Election officers	Designation, Office Address	Contact Telephone Number	Extent of Jurisdiction
1	ERO	District Revenue Officer, Guntur, Collectorate, Guntur	9849904004	Krishna - Guntur Districts(Erstwhile)
2	AERO	Revenue Divisional Officer, Tiruvuru O/o Revenue Divisional Office, Tiruvuru	9989345777	Entire 69-Tiruvuru AC
3	AERO	Sub Collector/ Revenue Divisional Officer, Nuzvid O/o Revenue Divisional Office, Nuzvidu	9849903964	Entire Nuzvid Revenue Division
4	AERO	Executive Director, SC Services Coop. Society Ltd., Machilipatnam O/o.Executive Director, SC Services Coop. Society Ltd., Machilipatnam	9849905965	Entire71-Gannavaram AC
5	AERO	Revenue Divisional Officer, Gudivada O/o Revenue Divisional Office, Gudivada.	9849903963	Entire 72- Gudivada AC/Gudivada Division.
6	AERO	Vice Chairman, Machilipatnam Urban Development Authority (MUDA), Machilipatnam. O/o. Urban Development Authority (MUDA), Machilipatnam.	7013542585	Entire-74 Pedana AC
7	AERO	Revenue Divisional Officer, Bandar O/o Revenue Divisional Office Bandar, Collectorate Compound, Machilipatnam	9849903962	Entire Machilipa-75tnam A.C/Machilipatnamr Divisior
8	AERO	District Civil Supply Officer, Krishna District District Civil Supply Office, Krishna District	8008301464	Entire -76 Avanigadda AC
9	AERO	District BC Welfare & Empowerment Officer, Krishna District O/o District BC Welfare & Empowerment Officer, Krishna District,Collectorate Compund, Machilipatnam	9052852666	Entire-77Pammarru(SC) AC
10	AERO	Revenue Divisional Officer, Vuyyuru O/o. Revenue Divisional Officer, Vuyyuru	9908662957	Entire 78 Penamaluru AC-Vuyyuru Division
11	AERO	Forest Settlement Officer, Vijayawada O/o.The Forest Settelment, State Guest House Compoud, behind Swarajya Maidan,Vijayawada	9908664634	Entire 79- Vijayawada West AC
12	AERO	Commissioner, Municipal Corporation, Vijayawada O/o.Commissioner, Municipal Corporation, Vijayawada	7027444666	Entire -80 Vijayawada Central AC
13	AERO	Sub Collector, Vijayawada O/o.Sub Collector, Punnama thota,MG road, Vijayawada	9849903965	Entire -81 Vijayawada East AC
14	AERO	Chief Executive Officer, Zilla Parishad, Krishna, Machilipatnam O/o.Chief Executive Officer, Zilla Parishad, Krishna, Machilipatnam	9100084629	Entire-82 Mailavaram AC
15	AERO	Revenue Divisional Officer, Nangigama O/o.Revenue Divisional Officer, Nangigama	9154970459	Entire-83 Nandigama AC
16	AERO	Project Director, DRDA, NTR District O/o.Project Director, DRDA, Gollapudi Vijayawada Rural NTR District	7981344125	Entire-84 Jaggayapet AC
17	AERO	Deputy Collector, District Vigilance Cell-II, O/o. the District Manager, APSCSC Ltd., Guntur O/o. the District Manager, APSCSC Ltd., Guntur	9951787612	Entire Pedakurapadu AC
18	AERO	Spl. Deputy Collector, Koneru Ranga Rao Committee, Collector's office, Gutur Collector's office, Gutur	9121284916	Entire 86-Tadikonda (SC) AC
